AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 150 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 09-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అంబులెన్స్ రాలేదు.. గర్భిణిని డోలీలో 10 కి.మీ. మోసుకెళ్లిన గ్రామస్థులు



టాప్-10 కుబేరుల జాబితా నుంచి బిల్ గేట్స్ అవుట్!

## రూరల్ ప్రజలకూ ఈ పాఠశాల అందుబాటులో ఉండాలి'




- 'వీఆర్ హైస్కూల్‌కు.. వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌గా పేరు మార్చడం సబబు కాదు.
- పాఠశాల అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకరిస్తే..పాఠశాల పేరు కార్పొరేషన్ స్కూల్‌గా మారుస్తారా? దీని ఆధునికీకరణకు కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులు సీఎస్ఆర్ నిధులు ఇచ్చాయి.

## ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలి

టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు.

ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన**

**జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిదాలి**




టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో మిగతా 2లో


## రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం.



- సానెల్లూరు జిల్లాలో టీడీపీ మూకలు అరాచకం సృష్టించాయి.
- మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి బీభత్సం సృష్టించారు. మిగతా 2లో

## బ్రిక్స్ ఘర్షణ కోరుకోవట్లేదు..

బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా స్పందించింది.బ్రిక్స్ గ్రూప్ ఘర్షణ కోరుకోవడం లేదని స్పష్టం చేసింది.



బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా స్పందించింది. మిగతా 2లో

## ఇండియాతో ట్రేడ్ డీల్‌కు దగ్గరలో ఉన్నాం: ట్రంప్

భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి దగ్గరలో ఉన్నామన్న ట్రంప్

పలు దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తున్న అమెరికా

అమెరికా వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల విషయంలో ప్రతిష్టంభన మిగతా 2లో




## కుంగింది బ్యారేజీ కాదు.. ఉత్తమ్ బ్రెయిన్



- కుంగింది బ్యారేజీ కాదని.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బ్రెయిన్ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
- అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉన్నదా అని ప్రశ్నించారు
- నీటిపారుదల శాఖ మంత్రిగా అజ్ఞానాన్ని మరోసారి బయట పెట్టుకున్నారని పేర్కొన్నారు.

కుంగింది బ్యారేజీ కాదని.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బ్రెయిన్ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా 2లో

## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి

తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు.

'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

"ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి.

జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలి"

అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కానున్నారు.

రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు.

అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు.

టీపీసీసీ చీఫ్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఇదే రోజున బాధ్యతలు స్వీకరించారు.

07-07-2021లో 4 సంవత్సరాల క్రితం పీసీసీ అధ్యక్షుడిగా చార్జ్ తీసుకున్నారు.

**నా జీవితంలో మరచిపోలేని మైలురాయి..**

**10న రాష్ట్ర మంత్రివర్గ భేటీ**

**దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి..**

**కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు.**



దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు.'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మాకు సవాల్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను సవాలుగా స్వీకరిస్తున్నాం

25 రోజుల్లో బీజేపీ రాష్ట్ర నూతన కమిటీ ప్రకటన

కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం


ఇకపై స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూర్తిస్థాయిలో దృష్టి

పార్టీలో ఎలాంటి వర్గాలు లేవని స్పష్టం చేసిన రామచందర్‌రావు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మిగతా 2లో

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు




- మైనార్టీలకు అధిక ప్రయోజనాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు
- మేం బందీలుగా బతుకుతున్నామంటూ తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు

దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ మిగతా 2లో

## రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన!

**అధికార పార్టీ ఒత్తిడితోనే కేసులు..!**

అధికార పార్టీ ఒత్తిడితోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపణ

పోలీసులు అమాయకులు, బదిలీలకు భయపడుతున్నారని వెల్లడి

రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన అంటూ తీవ్ర విమర్శలు




"ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా భయపడేది లేదు. జగన్ జెండాను వదిలే ప్రసక్తే లేదు" అంటూ మాజీ మంత్రి, మిగతా 2లో

## మంత్రి డోలాకు హైకోర్టులో ఊరట

**దిష్టిబొమ్మ దహనం కేసులో తదుపరి చర్యలు నిలుపుదల**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి హైకోర్టులో ఊరట లభించింది.

2021లో అప్పటి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన వ్యవహారంలో సింగరాయకొండ పోలీసులు నమోదు చేసిన కేసు, దాని ఆధారంగా దిగువ కోర్టులో జరుగుతున్న విచారణపై తదుపరి చర్యలన్నింటినీ 8 వారాలపాటు నిలుపుదల చేసింది.



## బ్రిక్స్ ఘర్షణ కోరుకోవట్లేదు..

బ్రిక్స్ గ్రూప్ ఘర్షణ కోరుకోవడం లేదని స్పష్టం చేసింది. "టారిఫ్ విధింపు విషయంలో మా స్పందనలో ఏ మార్పు లేదు. సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు. రక్షణాత్మక వైఖరితో ముందుకువెళ్లలేం" అని చైనా పునరుద్ఘాటించింది.బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. "బ్రిక్స్‌లో అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు" అని స్పష్టంచేశారు. ఈ సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే ట్రంప్ స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. వాణిజ్య సుంకాల విషయంలో ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లక్రితం చైనా-అమెరికాల మధ్య సుంకాల యుద్ధం నడిచింది.

## ఇండియాతో ట్రేడ్ డీల్‌కు దగ్గరలో ఉన్నాం: ట్రంప్

ఒకవైపు పలు కీలక దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తూ అమెరికా ఒత్తిడి పెంచుతుండగా, మరోవైపు భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మంగళవారం వైట్‌హౌస్‌లో ఆయన మాట్లాడుతూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యూకే, చైనాతో ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నామని, ఇప్పుడు భారత్‌తో డీల్‌కు చేరువలో ఉన్నామని ట్రంప్ తెలిపారు.బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాలపై ఆగస్టు 1 నుంచి అధిక సుంకాలు విధిస్తామని హెచ్చరిస్తూ అమెరికా లేఖలు పంపిన కొద్దిసేపటికే ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. కొన్ని దేశాలకు ఎంత సుంకం చెల్లించాలో తెలియజేస్తూ లేఖలు పంపుతున్నామని, న్యాయమైన కారణాలుంటే కొన్ని సర్దుబాట్లు చేసే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## కుంగింది బ్యారేజీ కాదు.. ఉత్తమ్ బ్రెయిన్

అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉన్నదా అని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా అజ్ఞానాన్ని మరోసారి బయట పెట్టుకున్నారని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మినిమం డ్రా లెవల్ 93.5 మీటర్లు అయితే.. 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయని.. కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశామని, అది చేయకుండా మళ్లీ అవే బురద రాజకీయాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లించాలని తాము అడుగుతుంటే, సాకులు చెబుతూ నీళ్లు కిందకు వదులుతున్నారని ఆరోపించారు.283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రికార్డు ఎలా సాధ్యమైందని నిలదీశారు.

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు.ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు.ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు.

## వీఆర్ హైస్కూల్ పేరు మార్చడం సబబు కాదు

'వీఆర్ హైస్కూల్‌కు.. వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌గా పేరు మార్చడం సబబు కాదు. పాఠశాల అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకరిస్తే..పాఠశాల పేరు కార్పొరేషన్ స్కూల్‌గా మారుస్తారా? దీని ఆధునికీకరణకు కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులు సీఎస్‌ఆర్ నిధులు ఇచ్చాయి. కార్పొరేషన్ నిధి ఎక్కడుందో నగర కమిషనర్ సమాధానం చెప్పాలి. ఇలాంటి పొరపాట్లు మళ్లీ జరగకుండా మంత్రులు నారా లోకేశ్, నారాయణలు చర్యలు తీసుకోవాలి' అని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వీఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవంలో ఆనం అన్న ఈ మాటలు చర్చనీయాంశమయ్యాయి.'వెంకటగిరి రాజా విద్యా సంస్థల్లోనే నేనూ చదువుకున్నా. 65 ఏళ్లపాటు వీఆర్ విద్యా సంస్థల నిర్వహణను ఆనం కుటుంబం చూసింది. రాజకీయ కక్షతో మేనేజ్‌మెంట్‌ను రద్దు చేసి.. పేద, మధ్యతరగతి పిల్లలకు విద్యను దూరం చేశారు. ఈ పాఠశాల ప్రారంభానికి ముందు వెంకటగిరి రాజాలు రూ.50 వేలు ఇస్తామని, దానికి వారి పేరు పెట్టాలని కోరడంతో పెట్టాం. ఆ తర్వాత వారు నిధులు ఇవ్వకపోయినా.. అదే కొనసాగించాం. ఏసీ సుబ్బారెడ్డి, ఆనం వెంకటరెడ్డి అధికారంలో ఉన్నా మార్చలేదు. ఇప్పుడు ఆ పేరు మార్చడం సరికాదు. వీఆర్ హైస్కూల్‌గా ఉంటేనే గౌరవప్రదంగా ఉంటుంది. నెల్లూరు నగరంతో పాటు రూరల్ ప్రజలకూ ఈ పాఠశాల అందుబాటులో ఉండాలి' అని ఆయన సూచించారు. కార్పొరేట్ల చేతుల్లో విద్యా వ్యవస్థ చిక్కుకుపోయిందని విమర్శించారు. పెద్ద కార్పొరేట్ విద్యా సంస్థలు నారాయణవేనని.. ఆయన ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుంటే, తామూ అదే బాటలో నడుస్తామని ఆనం వ్యాఖ్యానించారు.

## నా తల్లిని బెదిరించారు.. నేను ఇంట్లో ఉంటే చంపేవారు

సానెల్లూరు జిల్లాలో టీడీపీ మూకలు అరాచకం సృష్టించాయి. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు.ఈ నేపథ్యంలో పచ్చ మూకల దాడిపై ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇంట్లో ఉంటే ఆయనను కచ్చితంగా హత్య చేసేవారిని అన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న తన తల్లిని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'నిన్న రాత్రి నా నివాసం పై జరిగిన దాడి నన్ను హతమార్చడానికే అని అర్థమవుతోంది. నేను ఇంట్లో ఉండి ఉంటే నన్ను ఖచ్చితంగా చంపేసేవారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నా తల్లిని బెదిరించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. వేమిరెడ్డి దంపతులు ఇలాంటి రాజకీయాలకు పాల్పడతారని అనుకోలేదు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చరిత్ర నెల్లూరు వాసులు అందరికీ తెలిసిన విషయమే. నేను చేసిన ప్రతీ వ్యాఖ్యకి కట్టుబడి ఉన్నాను. గతంలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ దాడి విషయంలో పోలీస్ శాఖ న్యాయం చేస్తారన్న నమ్మకం నాకు లేదు. ఇటువంటి దాడులపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. డిప్యూటీ సీఎం అయిపోయినంత మాత్రాన కుర్చీలో కూర్చుని పోవటం కాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు.మరోవైపు.. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మీ మాట్లాడుతూ..'200 మంది అరాచక వ్యక్తులు ఒక్కసారిగా ఇంట్లో ప్రవేశించారు. కంటికి కనపడిన వస్తువులు అన్నింటినీ ధ్వంసం చేశారు. నీ కుమారుడు ఎక్కడ అంటూ నన్ను బెదిరించారు. నాకు ఆరోగ్యం సరిగా లేదు.

## టాప్-10 కుబేరుల జాబితా నుంచి బిల్ గేట్స్ అవుట్!

ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్రస్థానాల్లో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఇప్పుడు టాప్-10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దానధర్మాల కారణంగా సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఒకప్పుడు ఆయన వద్ద సహాయకుడిగా పనిచేసి, ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన స్టీవ్ బామర్, ఇప్పుడు సంపదలో గేట్స్‌ను అధిగమించడం విశేషం.ప్రఖ్యాత బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం, బిల్ గేట్స్ సంపద విలువను పునఃసమీక్షించారు. ఆయన చారిటీకి ఇస్తున్న ప్రాధాన్యత, గేట్స్ ఫౌండేషన్‌కు అందిస్తున్న భారీ విరాళాలను పరిగణనలోకి తీసుకుని ఈ లెక్కింపు చేపట్టారు. ఈ సమీక్షలో భాగంగా గేట్స్ సంపద విలువ ఏకంగా 52 బిలియన్ డాలర్లు (దాదాపు 30 శాతం) తగ్గింది. దీంతో ఆయన నికర సంపద 175 బిలియన్ డాలర్ల నుంచి 124 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఫలితంగా, ప్రపంచ కుబేరుల జాబితాలో 5వ స్థానంలో ఉన్న ఆయన, ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. ఇదే సమయంలో 172 బిలియన్ డాలర్ల సంపదతో స్టీవ్ బామర్ 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

## అంబులెన్స్ రాలేదు.. గర్భిణిని డోలీలో 10 కి.మీ. మోసుకెళ్లిన గ్రామస్థులు

రహదారి సౌకర్యం లేకపోవడం ఓ నిండు గర్భిణి పాలిట శాపంగా మారింది. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ రాలేకపోవడంతో గ్రామస్థులే డోలీ కట్టి 10 కిలోమీటర్లు మోసుకెళ్లారు. మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ ఘటన ఒడిశాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. భోజ్‌గూడ గ్రామానికి చెందిన సునాయి భోజ్ అనే గర్భిణికి ఆదివారం మధ్యాహ్నం పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. ఆమె కుటుంబ సభ్యులు వెంటనే ఖైరాపుట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ కోసం అభ్యర్థించారు. అంబులెన్స్ బయలుదేరినప్పటికీ రహదారి అధ్వానంగా, బురదమయంగా ఉండటంతో భోజ్‌గూడకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుసాయి పాడ గ్రామం వద్ద నిలిచిపోయింది.దీంతో ఏమాత్రం ఆలస్యం చేయని భోజ్‌గూడ గ్రామస్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. వెదురు బొంగులు, ఓ గుడ్డ సహాయంతో కుర్చీని కట్టి తాత్కాలిక డోలీని సిద్ధం చేశారు.

# క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి

"ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.టీపీసీసీ చీఫ్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఇదే రోజున బాధ్యతలు స్వీకరించారు. 07-07-2021లో 4 సంవత్సరాల క్రితం పీసీసీ అధ్యక్షుడిగా చార్జ్ తీసుకున్నారు.నాటి జ్ఞాపకాలతో సీఎం రేవంత్‌రెడ్డి చీఫ్‌గా బాధ్యతలు తసుకుంటున్న ఫోటోను ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. నియంతృత్వాన్ని సవాల్ చేసి.. నిర్బంధాన్ని ప్రశ్నించి, స్వేచ్ఛ కోసం యుద్ధం ప్రకటించిన మరిచిపోలేని సందర్భమని పేర్కొన్నారు. నేటి ప్రజా పాలనకు నాడు సంతకం చేసిన సంకల్పం.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ ఆశీస్సులు, రాహుల్ గాంధీ అండతో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జూలై 7 జీవితంలో మరచిపోలేని మైలురాయి.. అంటూ నాటి ఫోటో ట్వీట్ చేశారు.ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. ఇది చారిత్రాత్మకమైన రోజు అని, ఈ రోజు ఒక నాయకుడి కంటే గొప్ప ప్రజానాయకుడి ఆవిర్భావ దినం అని ఓ నెటిజన్ కామెంట్ ఆసక్తికరంగా మారింది. రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజానాయకుడిగా రేవంత్ అన్న నిలిచారని మరో యూజర్ ఆసక్తికర కామెంట్ చేశారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 10న మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. విధానపరమైన అంశాలపై ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి ప్రతి నెలా రెండు పర్యాయాలు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీ సుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ సమావేశా న్ని నిర్వహించనుంది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల శాశ్వత పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎన్డీఎస్‌ఏ నిపుణుల కమిటీ సమర్పించిన తుది నివేదికపై మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. దీని ఆధారంగా బరాజ్‌ల పునరుద్ధరణకు తదుపరి కార్యాచరణను ప్రభుత్వం సిద్ధం చేయనుంది. ఈనెల 14 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీని ప్రభుత్వం ప్రారంభించనుంది. దీనిపై కూడా మంత్రివర్గం చర్చించి ఆమోదించనుంది. స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించనుంది. స్టాంపుల చట్ట సవరణ బిల్లును మంత్రివర్గం ఆమోదించనుంది. లైంగిక బాధితులైన చిన్నారులకు అందించే పరిహారం దాతృత్వం కాదని.. అది బాధ్యతని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ దుష్ప్రభావాలను ఎదుర్కొనేందుకు బలమైన చట్టాలు రూపొందించాలన్నారు. ఆన్‌లైన్ గ్రూమింగ్, సైబర్ బెదిరింపులు, లైంగిక వేధింపులు సవాళ్లు విసురుతున్నాయని.. వాటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక సంరక్షణ అందించే కుటుంబ, సమాజ మద్దతు వ్యవస్థలను నిర్మించాలని సూచించారు. పోలీసులు, ప్రాసిక్యూటర్లు, వైద్యులు, మనస్తత్వవేత్తలు, న్యాయాధికారులు.. సానుభూతి, సున్నితత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బలహీనులు, అవసరమైన వారికి రక్షణగా నిలిచి.. ప్రతి చిన్నారికి జవాబుదారీగా ఉండాలని కోరారు.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'అలహాబాద్ హైకోర్టులో జువెనైల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఐదేళ్లు పనిచేసిన సమయంలో చిన్నారుల ఇబ్బందులు తెలుసుకొనే అవకాశం లభించింది. బాధిత చిన్నారులకు న్యాయం, పునరావాసం అందించాలి. పోక్సో చట్టం, పిల్లల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలి. ముందుగా సమస్య సంక్లిష్టతను గుర్తించాలి. లైంగిక వేధింపులకు గురైన బాలలు తక్షణం వారికి జరిగిన గాయం నుంచి మాత్రమే బాధపడరు. వారిని రక్షించడానికి ఉద్దేశించిన వ్యవస్థలతో తరచుగా తిరిగి గాయపడుతుంటారు. అటువంటి పిల్లలకు న్యాయం అంటే నిందితులకు శిక్ష మాత్రమే కాదు.. బాధితులకు శారీరక, మానసిక వైద్యంతోపాటు భవిష్యత్‌పై ఆశను పునరుద్ధరించాలి'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ చెప్పారు. 'లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం తీసుకురావడం ఓ మైలురాయి. ఇది పిల్లల హక్కులను నివేదిస్తుంది. సాక్ష్యాల నమోదు, దర్యాప్తు, విచారణ కోసం బాధితులకు స్నేహపూర్వక విధానాన్ని కల్పిస్తుంది. అయితే చట్టాలు ఎంత మంచి ఉద్దేశంతో ఉన్నా వాటి అమలు తీరు కూడా పగడ్బందీగా ఉండాలి. మానసిక మద్దతు, ఉచిత న్యాయం, పునరావాసం, పునరేకీకరణకు కొత్త పథకాలు కొనసాగించాలి. తెలంగాణలో భరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం. పోలీసులు, వైద్య నిపుణులు, న్యాయ సాయం, మానసిక ఆరోగ్య నిపుణులను ఒకేచోట అందించడంలో వాటి పాత్ర ప్రశంసనీయం.భరోసా కేంద్రంలోకి అడుగుపెట్టే బాధిత చిన్నారికి పోలీస్‌స్టేషన్‌లోకో లేక ఆస్పత్రిలోకో అడుగుపెట్టిన భావన కలగదు. భద్రత, వైద్య సాయం కోసం వచ్చామన్న ఉద్దేశంతో ఉంటారు. ఇలాంటి కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పోలీసులు, న్యాయాధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, వైద్య సిబ్బంది, బాలల మనస్తత్వవేత్తలు, ఎన్‌జీవోలు అంతా కలసి పనిచేయాలి. ఈ ప్రయత్నంలో విధాన సంస్కరణలు అవసరం'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. 'పోక్సో కేసుల విచారణలో జాప్యం, పథకాల అమల్లో ఆలస్యం, సిబ్బంది లేమి లాంటి లోటుపాట్లను అధిగమించాలి. చైల్డ్ ఫ్రెండ్లీ కో ర్టుల ఆవశ్యకతను సుప్రీంకోర్టు పలుమార్లు నొక్కిచెప్పింది.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు.పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం-మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మాకు సవాల్

భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు.అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారుజూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు ఓ ఛాలెంజ్ లాంటిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు.ఆయన హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు తమకు ఓ ఛాలెంజ్ అని అన్నారు. పోయిన ఎన్నికలకు ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉందని.. అప్పుడున్న పరిస్థితులు వేరు, ఇప్పుడున్న సమీకరణలు వేరని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలకు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వారు గెలుపొందడం అంత ఆశామాషీ విషయం కాదన్నారు. తొలిసారిగా తాము త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నామని అన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో జరగబోయే ప్రతి ఎన్నికను సీరియస్‌గా తీసుకుంటామని.. త్వరలో బీజేపీ కొత్త వర్కింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీలో ఎలాంటి గ్రూపులు లేకుండా చేస్తానని రాంచందర్ రావు అన్నారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికను తమ పార్టీ ఒక సవాలుగా తీసుకుంటోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. బలమైన ప్రతిపక్షం బరిలో ఉంటే ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక వ్యాఖ్యలు చేశారు.రానున్న 25 రోజుల్లోనే బీజేపీ పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని రామచందర్‌రావు వెల్లడించారు. పార్టీలోని ముఖ్య నేతలతో చర్చించి, అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీలో ఎటువంటి వర్గాలు లేవని, అందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐక్యంగా పనిచేస్తారని ఆయన వివరించారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ పెద్దగా దృష్టి సారించలేదని, అయితే ఈసారి వాటిపైనా ప్రత్యేకంగా దృష్టి పెడతామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయగా, అక్రమ కట్టడాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.మీడియా సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మీడియా సంస్థలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీఎన్ కార్యాలయానికి భద్రత కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు.ఇకపై మీడియాపై గానీ, సామాన్య ప్రజలపై గానీ దాడులు చేస్తే ఊరుకునేది లేదని, వారి అంతు చూస్తామని హెచ్చరించారు. "మీడియా సంస్థలపై దాడులు చేస్తే ఖబడ్దార్... టీ న్యూస్ సంగతి చూస్తాం" అని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తామని, తమపై తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగానే ఎదుర్కొంటామని, దాడులు చేయబోమని స్పష్టం చేశారు.అదే సమయంలో, పాతబస్తీలోని సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్మించిన అక్రమ కాలేజీ భవనంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భవనాన్ని కూల్చలేమని ప్రభుత్వం చెప్పడంపై మండిపడ్డారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, మూసీ పరీవాహక ప్రాంతాల్లోని పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని, లేకపోతే ప్రజల పక్షాన బీజేపీయే ఆ పని చేస్తుందని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు.

# కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

వైసీపీ కీలక నేత పేర్ని నాని అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తనపై నమోదైన కేసు విచారణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరైన పేర్ని నాని... విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### అధికార పార్టీ ఒత్తిడితోనే కేసులు..!

"గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ల గ్రామంలో పర్యటించినప్పుడు నేను కూడా ఆయన వెంట ఉన్నాను. కేవలం మూడు కార్లలో వెళ్లిన వంద మందిలో ఒకడినైన నాపై ఏకంగా 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమే," అని పేర్ని నాని ఆరోపించారు. ఈ కేసులో సత్తెనపల్లి పోలీసుల తప్పేమీ లేదని, వారు కేవలం పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారని అన్నారు. "అధికార పార్టీ నేతలు చెప్పినట్టు వినకపోతే బదిలీలు చేస్తామని, సస్పెండ్ చేస్తామని పోలీసులను భయపెడుతున్నారు. ఆ ఒత్తిడితోనే వారు అమాయకులపై కేసులు పెట్టాల్సి వస్తోంది" అని నాని వ్యాఖ్యానించారు.

### రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన!

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగడం లేదని, సైకో, నరకాసుర పాలన నడుస్తోందని పేర్ని నాని తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలనే దురుద్దేశంతోనే ఇలాంటి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నన్ను మహా అయితే బందరు నుంచి సత్తెనపల్లికి తిప్పుతారు, అంతకుమించి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఇలాంటి బెదిరింపులకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడరు" అని స్పష్టం చేశారు.

బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న 17వ బ్రిక్స్ సదస్సు చివరి రోజున ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.2026లో భారత్‌లోనే బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో బ్రెజిల్ నుంచి బ్రిక్స్ నాయకత్వాన్ని భారత్ అందుకోనుంది. ఈ క్రమంలోనే మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'బ్రిక్స్‌ను మా ప్రెసిడెన్సీలో కొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తాం. బ్రిక్స్ అంటే బిల్డింగ్ రెసిలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కోఆపరేషన్ అండ్ సస్టయినబిలిటీ అని అర్థం వచ్చేలా చేస్తాం. మా జీ20 చైర్మన్‌షిప్‌లో గ్లోబల్ సౌత్ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చినట్లే.. బ్రిక్స్‌ను కూడా మానవీయ కోణంలో ముందుకు తీసుకెళ్తాం' అని చెప్పారు.పర్యావరణం, సీవోపీ, గ్లోబల్ హెల్త్‌పై జరిగిన సెషన్‌లో మాట్లాడిన మోడీ.. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రికవరీని ప్రస్తావించారు. అలాగే ప్రపంచానికి హాని చేసే శత్రువులను ఓడించడానికి అందరూ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. 'వైరసులకు వీసాలు అక్కర్లేదని కొవిడ్ ప్యాండెమిక్ నిరూపించింది. అలాగే ఇలాంటి సమస్యలకు సమాధానాలు కూడా వ్యక్తుల పాస్‌పోర్టులు చూసి ఎంపిక చేసుకోకూడదు. అందరూ ఎదుర్కొనే సవాళ్లను కలిసి ఎదుర్కొంటేనే విజయం సాధిస్తాం' అని చెప్పారు.

# మంత్రి డోలాకు హైకోర్టులో ఊరట

అమరావతి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో అప్పటి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన వ్యవహారంలో సింగరాయకొండ పోలీసులు నమోదు చేసిన కేసు, దాని ఆధారంగా దిగువ కోర్టులో జరుగుతున్న విచారణపై తదుపరి చర్యలన్నింటినీ 8 వారాలపాటు నిలుపుదల చేసింది. వ్యాజ్యంలో ప్రతివాదిగా ఉన్న ఫిర్యాదుదారు, అప్పటి సింగరాయకొండ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు నోటీసులు జారీచేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి సోమవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన వ్యవహారంలో తనపై మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2021లో ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో పాటు చార్జ్‌షీట్‌ను కొట్టివేయాలని కోరుతూ మంత్రి డోలా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు ఆధారంగా కందుకూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో జరుగుతున్న విచారణపై తదుపరి చర్యలు నిలుపుదల చేయాలని కోరారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు రాగా పిటిషనర్ తరపు న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై నమోదైన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనన్నారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్‌కు వర్తించవన్నారు. కేసును కొట్టివేయాలని కోరారు. ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... పోలీసులు ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు. కేసులో మొత్తం 48 మంది నిందితులుగా ఉన్నారన్నారు.

అఖండ భూమి

బుధవారం 09-07-2025

# సకల కళాకారుల అవార్డ్స్ వేడుకలు



రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులకు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జులై 8 (అఖండ భూమి న్యూస్) :** కళాకారుల క్షేమమే లక్ష్యంగా భావిస్తున్న సంస్థ స్టేజి %ఽ% ఫిలిం సకల కళాకారుల సంక్షేమ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల డ్యాన్స్ ర్స్ %ఽ% యాంకర్స్ సింగర్స్ ఒకే వేదిక మీద మీరు అభిమానించే కళాకారులను, కళాకారులకు పని కల్పించే ఆర్గనైజర్స్ ని కలిపే గొప్ప వేదిక సకల కళాకారుల అవార్డ్స్ వేడుక 700/-రూ? ఎంట్రి ఫీజుతో 10,00,000/-లక్షలు రూ? ఇన్సూరెన్స్ ఫ్రీ గా చేయబడును అని సంస్థ పౌండర్ ప్రెసిడెంట్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి తెలిపారు ఈ సందర్భంగా చరణ్ ప్రభాకర్ మాట్లాడుతూ సభ్యత్వం కలిగి హజరైన ప్రతి కళాకారునికి ఆర్గనైజర్స్ కి సినీప్రముఖల చేతుల మీదు గా సన్మానం వారి పోటో తో కలిగిన మెమొంటో 10 లక్షల ఇన్సూరెన్స్ బాండు, ఇన్సూరెన్స్ నెంబర్ కలిగిగా ఐడి కార్డ్ ఉచితంగా ఇవ్వబడును. ఈ అవార్డు ఫంక్షన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం కలదు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అనుకున్న కళాకారులు తక్షణమే 700/- రూ? చెల్లించి మీ సభ్యత్వం నమోదు చేసుకోగలర.. తేది: 25-06-2025 నుండి 15-07-2025 వరకు సభ్యత్వ కార్యక్రమం జరుగును. సంస్థ గౌరవ అధ్యక్షులు మిరియాల ఏడుకొండలు గారు రిటైడ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ కళా రంగంలో ఎవరూ చేయని ప్రయత్నం మా చరణ్ చేశాడు ఇంత మంచి కార్యక్రమాన్ని కళాకారులందరూ వినియోగించుకొని వారికి వారి కుటుంబానికి భరోసా కల్పించే ఈ ఇన్సూరెన్స్ కార్యక్రమం జయప్రదం అవుతుందని ఆశిస్తూ మా సహాయ సహకారాలు ఎప్పుడు కళాకారులకి ఈ సమస్త కి ఉంటుంది అని తెలిపారు స్టేజి %ఽ% ఫిలిం సకల కళాకారు సంక్షేమ సంఘం సెల్ నెంబర్స్ 8977778258, 95057 72750, సంస్థ పౌండర్ %ఽ% ప్రెసిడెంట్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి. సినీ దర్శక నిర్మాత కళావతి మెగా ఈవెంట్స్ గుంటూరు ప్రోగ్రాం జరిగే తేదీ: 20/7/2025 ఉ:10 గం: నుండి :సా:5:గం వరకు అవార్డు ఫంక్షన్ నిర్వహించే అడ్రస్ : వేదిక పాత గుంటూరు యాదవుల బజార్ కృష్ణుడు కళ్యాణమండపం.

# ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంచే కార్యక్రమం

**ఆలమూరు,జూలై 8(అఖండ భూమి):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంచే కార్యక్రమాన్ని సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన తాడి సూర్యప్రభ కు చెందిన ఎకరం పొలంలో తైవాన్ జామ రకం 444 మొక్కలు నాటడం ప్రారంభించారు.కాలపరిమితి 3 సంవత్సరాలు,అంచన విలువ రూ.1,97,936/లు. ఈ సందర్భంగా డిఎల్ పిఓ అయిన ఆలమూరు ఎంపిడివో ఏ రాజు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల వవన్ కళ్యాణ్ సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం



అందజేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అరుణ,జనసేన పార్టీ నాయకుడైన చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు,జాతీయ మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాసు,సచివాలయ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్



లు,పంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ వేతన శ్రామికులు పాల్గొన్నారు.

# దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా జూలై 8 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏపీ పేపర్ మిల్ మెయిన్ గేట్ ఎదురుగా గల శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మనసుల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా ఉండేటట్టు పాలన కొనసాగించి 108 సర్వీస్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి జనరంజక పథకాలను ప్రవేశపెట్టి తూచా తప్పకుండా పేదవారికి చేరేటట్టు అమలు పరచారని, పేదవారు కూడా ఇంజనీర్లు, డాక్టర్లు గా చదువుకునేటట్టు ఫీజు రియంబర్స్మెంట్ పథకం కూడా అమలుపరిచారని అందుకే ఆయన ప్రజల మనసుల్లో ఎప్పటికీ స్థిర స్థాయిగా పిలిచిపోయారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తక్షణం విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలని,



ఆదానితో విద్యుత్ ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి హోదాలో ఈనెల 10వ తారీకు గురువారం నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గోదావరి గట్టున ఉన్న జిల్లా విద్యుత్ సూపరింటెంట్ ఇంజనీర్ వారి ఆఫీస్ వద్ద దీక్ష చేస్తానని డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ప్రకటించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా పేదవారికి రగ్గులు పంచి పెట్టడం జరిగింది. ఈ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బెజవాడ రంగారావు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జెటి రామారావు, సిటీ జనరల్ సెక్రటరీ పట్నాల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ దుర్గా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, జిల్లా లింగాస్టిక్స్ చైర్మన్ కిషోర్ జైన్, రాజమండ్రి రూరల్ మండలం ప్రెసిడెంట్ డాక్టర్ వీరభద్రరావు, జిల్లా సెక్రటరీ దయ్యాల రాజు, నగర ఎస్సీ సెల్ చైర్మన్ బత్తిని చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ



వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, జూలై 8 (అఖండ భూమి న్యూస్):** పేదల పాలిట దైవంగా ఖ్యాతి గాంచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కోటగుమ్మం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్



నాయకులు, పీసీసీ సభ్యులు బాలేపల్లి మురళీధర్ మరియు బోడా వెంకట్ నేతృత్వంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ, వైఎస్సార్ పేదల పక్షపాతి, సంక్షేమానికి మారుపేరన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలు లక్షలాది మందికి మేలుచేసినవే అని పేర్కొన్నారు. బోడా వెంకట్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి వన్నె తెచ్చిన నేతని, ఆయన బాటలో నడిచి పార్టీ గౌరవాన్ని తిరిగి తెచ్చేందుకు కృషి చేస్తాం అని పిలుపునిచ్చారు. అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, వైఎస్సార్ వల్ల కాంగ్రెస్‌కి, కాంగ్రెస్ వల్ల వైఎస్సార్‌కి గుర్తింపు వచ్చిందన్నారు. ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చింతాడ వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి కాటం రవి, నగర మహిళా అధ్యక్షురాలు చామర్తి లీలావతి, ఇజ్జరౌతు సత్యనారాయణ, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తారకేష్, బండారు వెంకన్న, రూరల్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

జన హృదయ విజేత.. సంక్షేమ ప్రదాత.. అపర భగీరధుడు

ఎంపీపీ "బడుగు రమేష్", జడ్పిటిసి "వారానూక రాజు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 8 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమ స్ఫూర్తి ప్రదాత అపర భగీరథుడు జన హృదయ విజేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎంపీపీ బడుగు రమేష్ జడ్పిటిసి వారా నూకరాజు అభివర్ణించారు. మంగళవారం మండలంలో నల్గొండ లో చింతపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జై టి రాజులమ్మ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ జడ్పిటిసి వారా నూకరాజు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత విధి వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. ఆయన ముఖ్యమంత్రి హోదాలో జల యజ్ఞం పేరుతో పల్లెలన్నీ సస్యశ్యామలం చేసిన మహోన్నతమైన వ్యక్తిని అన్నారు. రోగులు పాలిట ఆరోగ్య శ్రీ రూపంలో ఆపద్బాంధవుల ఆదుకున్నారని పేర్కొన్నారు. ఈ విధంగా తన పరిపాలనలో సంక్షేమం అభివృద్ధి సమపాలనలో చేస్తూ అందరికి హృదయాల్లో జననేతగా ఎదిగిన మహోజ్వాల వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు అప్పన వెంకటరమణ అంబటి నూకాలమ్మ, అల్లూరి జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ మాజీ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దాడి నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, పాడేరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ బండి సుధాకర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నాయుడు సర్పంచులు నత్తూరి సోమన్న దొర వేమల రమణ కూడా రాజబాబు వేముల శ్రీను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు చెద్ద సావిత్రి అమ్మోర్తి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అనుబంధ కమిటీ నాయకులు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ (రాజమండ్రి సిటీ )నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**రాజమహేంద్రవరం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రాజమండ్రి ఆధ్వర్యంలో 2025 - 26 కు సంబంధించి నూతన కార్యవర్గము ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ఆదివారం సాయంత్రం స్థానిక మార్కండేయ స్వామి టెంపుల్ సమీపంలో ఉన్న లైన్స్ క్లబ్ లో నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా వి. రవికుమార్, సెక్రటరీగా ఎస్.శేషు బాబు, కోశాధికారిగా జి. గిరీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజమహేంద్రవరంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవలు అభినందనీయం అని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. 2008లో స్థాపించబడిన మా సంస్థ గడిచిన 17 సంవత్సరాల నుంచి పేదవారికి విద్య, వైద్యంలో అన్ని రంగాల్లోనూ అందిస్తున్నామని, ఎవరైనా పేదవారు సహాయం కావాలంటే మా అలయన్స్ క్లబ్ ని సంప్రదించవచ్చని సెక్రెటరీ శేషు బాబు తెలిపారు. క్లబ్ అభివృద్ధి కోసం తమ సర్వ శక్తుల ప్రయత్నం చేస్తామని, పేదవారి కోసం తమ సేవలో నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని నూతనంగా నియమితులైన ప్రెసిడెంట్ : వి.రవి కుమార్, సెక్రటరీ : ఎస్. శేషుబాబు ట్రెజరర్ : జి.గిరీష్ కుమార్ (గుప్తా) తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్టుగా పెంకె గోవిందరాజు, స్పెషల్ గెస్ట్ గా కె బుచ్చిరాం, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ కె. కుమారి, ఇండక్షన్ ఆఫీసర్ కె వి సత్యనారాయణ, టీ వరలక్ష్మి, ఎం మాధవరావు, ఎం వాణిశ్రీ, వాకా శ్రీనివాసరావు, క్లబ్ అడ్వైజర్ సిహెచ్ త్రినాధ్ మరియు క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## పిట్టలవాని మండలంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని మండలంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి అనీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కాలం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారని అయన వెల్లడించారు దేశంలో అటువంటి నాయకులు అరుదుగా ఉంటారని ఆయన తెలియజేశారు రాష్ట్ర రాజకీయాల్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన మహా గొప్ప నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీకి వల్లబాలిన ప్రేమ ఉంటుందని ఆయన తెలియజేశారు అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం దొంతి రెడ్డి సింధు కోటిరెడ్డి మండల కన్వీనర్ ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు షేక్ మౌలాలి సర్పంచ్ బొలగాని అరుణకుమారి సుబ్బారావు మండే విజయ్ కుమార్ మండల ఎస్ఎస్ఎన్ నాయకుడు బడుగు ప్రకాష్ రావు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

## సీఐ విద్యాసాగర్ ను అభినందించిన ఏపీ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర వైస్ చైర్మన్ గారపాటి.



**ఆలమూరు,జూలై 8(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ అనేక సందర్భాల్లో మానవత్వం చూపిస్తున్నారని గోదావరి బ్రిడ్జిపై అనేకమందిని ప్రాణాపాయం నుండి కాపాడుతున్నారని ప్రతి అధికారులకు ఇది ఆదర్శంగా నిలవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ సిఐ కి ఫ్లవర్ బోకే ఇచ్చి,దుశ్శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో ఉన్నప్పుడు అనుకోని విధంగా అలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయని అప్పుడు నా ధర్మాన్ని నిర్వహిస్తున్నానని సీఐ విద్యాసాగర్ తెలియజేశారు.

## జేగురుపాడు గ్రామంలో ఘనంగా సంక్షేమ సారథి వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖరరెడ్డి గారి 76వ జయంతి వేడుకలను జేగురు పాడు గ్రామంలో కడియం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ శ్రీ స్టాలిన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులుతో కలసి గ్రామంలో ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ..పేదవాడు గొప్పవాడు కావాలి రైతు రాజు కావాలి అని కలలుగని వాటిని సహకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి..., అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ గారికే చెందుతుందని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలుతో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు ..ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలపర్తి ప్రకాష్ కుమార్ (పండు), మద్దుకూరి గోపి, సొసైటీ ప్రెసిడెంటు శాకా కిరణ్,మోటుక మునియ్య, నిచేనకోళ్ళ గోవిందు, బుడ్డిగ లక్ష్మణరావు, కామన సోమరాజు,మద్దుకూరి పుల్లయ్య, లారా, రాయి మోహన్,మారే శ్రీను, వెలుపల్లి సుబ్రహ్మణ్యం, నాగిరెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## బాపట్ల ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

సిఐటియూ ఆధ్వర్యంలో



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు... సిఐటియు బాపట్ల నాయకులు శరత్ మాట్లాడుతూ గత 15రోజుల నుండి వేతనాలు పెంచాలని,సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న పట్టించుకోని రాష్ట్రప్రభుత్వం,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రేపు చలో విజయవాడకి తరలిరావాలి,జూలై 4నుండి అత్యవసరాలు మంచినీళ్లు,విద్యుత్తు లాంటి విధులు నిర్వహిస్తున్న కార్మికులు కూడా నిరవధిక సమ్మెలోకి వెళ్లి ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు,ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు అమలుచేయాలి,జీవో నెంబర్ 36 ప్రకారం 24,500 వేతనం అమలుచేయాలి,తక్షణం తల్లికివందనం ఇవ్వాలి,ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలి,గత సంవత్సరం 17రోజుల సమ్మె ఒప్పందాలు అమలుచేయాలన్నారు. బాపట్ల జిల్లా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు యూనియన్ నాయకులు రత్నం,నాని,అశోక్, బాపట్ల పట్టణ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీకృష్ణ,హరిబాబు, సాంబి రెడ్డి,ప్రమీల,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరి పాలనలో తొలి అడుగు....

## చెన్ను తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం....



**రాపూర్ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రాపూరు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామం లో నిర్వహించారు. ఇందులో టీడీపీ నాయకుడు పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మెన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, చెన్ను భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను, రాబోయే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా చెన్ను తిరుపాల్ రెడ్డి ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే పాలన ఉంటుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు చెన్ను అశోక్ రెడ్డి, నల్లవడ్ల పెంచల్ రెడ్డి, మధు రెడ్డి, చానా, చంద్ర మోహన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ నీ అభినందించిన..అచ్చుకోలు మురళి.. మాదసు భాను ప్రసాద్ లు



**చిలకలూరిపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని నీ సీనియర్ రాజకీయ నాయకులు అచ్చుకోలుమురళి.లోకసత్తా నాయకులు మాదాసు బాను ప్రసాద్. అందేలా శౌరి లు మర్యాద పూర్వకంగా కలసి శాలవ తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హర్యానాలోని, గురుగ్రామ్ లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ లతో"రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అంశంపై అవగాహన కల్పించడం కోసం జరుగుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి సమావేశాలలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఆ సమావేశాలలో పాల్గొన్న ఆయనకు.స్థానిక సంస్థల బలోపేతం అంశం పై మాట్లాడేందుకు హర్యానా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వేదిక అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ షేక్ రఫానీ స్థానిక సంస్థల బలోపేతం పై విలువైన సూచనలను, ఆ వేదిక ద్వారం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణమని కొనియాడారు.. పట్టణ, గ్రామ పంచాయతీలు మౌలిక వసతులు సదుపాయాల కల్పన కోసం ఆయన చేసిన పలు విలువైన సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతను ఇచ్చి కార్యరూపంలోకి తీసుకువస్తే స్థానిక సంస్థలు మరింత బలోపేతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటం బహుకరించి అభినందనలు తెలియజేశారు.

# గాదె యువసేన ఆధ్వర్యంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రం లోని వైయస్సార్ ఐలాండ్ సెంటర్లో ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాల వేసి గాది యువసేన ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించూ అభివృద్ధి ప్రదాత ప్రజల కోసం అహర్నిశలు చేసిన సేవలను స్మరించుకుని తదనంతరం టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన గాదె యువసేన తదనంతరం మండల పరిషత్ కార్యాలయం పరిశ వారిపాలెం,దేగల వారిపాలెం గ్రామాలలో ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో గోవతోటి విజయ్ దేగల రవి రెడ్డి చేబ్రోలు రవికుమార్,అలవల అశోక్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి, పులుగు సుబ్బారెడ్డి,దోమ శ్రీనివాసు రెడ్డి,పులుగు గోపిరెడ్డి,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,దేగల దుర్గా రెడ్డి, దొంతిబోయిన వెంకటరెడ్డి,పులి దినేష్ రెడ్డి,దొంతుబోయిన గోపిరెడ్డి, అలవల మూర్తి రెడ్డి మరియు గాదె యువసేన గాదె అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండ్లతోటల పెంపకం కార్యక్రమం




**జూలై 8 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం. నడింపాలెం పంచాయతీ. లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పండ్ల తోటల పెంపకం కార్యక్రమం నడింపాలెం పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ. జనసేన కార్యకర్తలు కూడా నరేష్. సుమర్ల రమణమూర్తి. పె షా కమిటీ సభ్యులు సింహాచలం రాధాకృష్ణ. వార్డు మెంబర్ చిలకమ్మ ఇతర రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ధార. మరియు. రత్నం. మేట్ లు చెర్రేకు ఆనంద్. మాతే బాలరాజు. స్థానిక రైతులు. సంపత్ లక్ష్మణరావు కూడా కృష్ణారావు. పాడి లక్ష్మణరావు ఇతర రైతులు హాజరు అయ్యారు

# సుపరిపాలన కార్యక్రమంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ



**వెంకటగిరి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 4వ వార్డ్, సాలికాలని నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణలి%చీణూ% కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడి సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, %అంట% కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారద సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "వైఎస్" ను భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు

గొప్ప ప్రజా నాయకుడు వైయస్సార్

వైఎస్సార్ సీపీ రాపూరు మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్ రెడ్డి

రాపూరు లో ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు, నివాళి



**రాపూర్ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రాపూరు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు భగవంతునితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని మడమతిప్పని గొప్ప ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాపూరు మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాపూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న మహానేత విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి తో కలసి బొడ్డు మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొడ్డు మధుసూదన్ రెడ్డి,దందోలు నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గొప్ప రాజకీయ దురంధరుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.పల్లెలకు వైద్యాన్ని చేరువచేసి ప్రజల ప్రాణాలను రక్షించిన గొప్ప నాయకుడు అతను అని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మేలైన వైద్యాన్ని అందించిన ఘనత ఆయనదని కొనియాడారు. వైయస్ పాలనలో పేద ప్రజలు అడిగిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లభించాయని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరులోనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన మార్కు మరి ఎవరికి సాధ్యం కాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో డాక్టర్ ఖాదర్ బాషా,వంకేవోలు కోటేశ్వరరెడ్డి,ఏటూరి మురళి రెడ్డి,ప్రసాద్ రెడ్డి,గోపాల్ రెడ్డి,పిచ్చి రెడ్డి,గౌస్ పిర్,పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పంటలు సాగు చేసిన ప్రతి ఒక్కరూ రైతు బీమా చేయించుకోవాలి



**పుల్లలచెరువు జూలై 8 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని నారజముల తండా మరియు రాచకొండ గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ వి.గోపి కృష్ణా మాట్లాడుతూ పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు అలాగే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాలు లిస్ట్ లో పేరు లైని రైతులు మీ రైతు సేవా కేంద్రం లో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ నీ కలిసి కొత్తగా అర్జీ పెట్టుకోవాలని తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు ప్రభుత్వం విడుదల చేసింది అని తెలిపారు ఇందులో భాగంగా పి ఎం ఎఫ్ బి వై (పంట కోతల ఆధారిత ఇన్సూరెన్స్) దీని క్రింద ఆరు రకాల పంటలు అనగా వరి, కంది, నువ్వులు, మినుములు, సజ్జలు, మిరప పంటలకు ఆర్డబ్ల్యూబిసిఐఎస్ ఇన్సూరెన్స్ (వాతావరణం ఆధారిత ఇన్సూరెన్స్) ఇందులో రెండు రకాల పంటలు పత్తి, వేరుశనగకు ఇన్సూరెన్స్ వర్తింపబడుతుందన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు ఎకరానికి కంది రూపాయలు 430 ,వరి రూ 860, మిరప రూ 4500, మినుము రూ 205, నువ్వులు రూ 180 చెల్లించి తమ పేర్లను క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించుకోవలసినదిగా తెలిపారు .ఖరీఫ్ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని మరియు కౌలు రైతు రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి %జజ=జ% కార్డులు తీసుకోవలసినదిగా తెలియజేశారు సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు ఇతర పథకములకు అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది కనుక కౌలు తీసుకున్న రైతు సోదరులందరూ సిసిఆర్సి కార్డులను తీసుకోవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో %ూజూ% మంత్రు కోటేశ్వరరావు నాయక్,%=ాఖ% సిబ్బంది శాంతి బాయి, హనుమంతరావు నాయక్ మరియు రైతులు పాల్గొనారు .

# పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్


-అయన పాలన రాష్టంలో ఓ స్వర్ణయుగం

-రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ వంటి పథకాల రూపకర్త

-తండ్రిని మించిన తనయుడిగా జగన్ నవరత్నాలు అమలు

-డా వైఎస్ 76వ జయంతి వేడుకలలో మాజీ ఎంపీ భరత్

-పలుచోట్ల కేక్ కటింగ్ లు, 8వ వార్డులో దుప్పట్లు పంపిణీ




**రాజమహేంద్రవరం, జూలై 8 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్ నివాళులర్పించారు. స్థానిక వి.ఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ లోని సిటీ వైసిపి కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని, డాక్టర్ వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాడితోట సెంటర్ వాంబే గృహాలదగ్గర, కోటగుమ్మం సెంటర్ దివంగత నేత డాక్టర్ శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర, క్వారీ మార్కెట్ సెంటర్ సెంటర్ దగ్గర, దానవాయిపేట ఫణీంద్ర స్కానింగ్ సెంటర్ తదితర చోట్ల జరిగిన దివంగత డాక్టర్ శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలలో మాజీ ఎంపీ భరత్ పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 8వ వార్డులో సత్తిరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా మాజీ ఎంపి భరత్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టారని గుర్తుచేసారు. దీర్ఘకాలిక వ్యాధులతో, గుండె జబ్బులతో బాధపడే పేదలు ఎంతోమంది ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం చేయించుకున్నారని ఆయన గుర్తుచేశారు. అలాగే పేదవర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రవేశపెట్టారని, ఫలితంగా ఎన్నో కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని స్థిరపడ్డారని ఆయన పేర్కొన్నారు. అద్భుత పథకాలతో డాక్టర్ వైఎస్ పాలన ఒక స్వర్ణయుగంలా సాగిందని ఆయన అభివర్ణించారు. తండ్రి బాటలో తండ్రికి తనయుడిగా నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భరత్ అన్నారు. చిన్నపిల్లలు పనులకు కాదు, బడులకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో అమ్మవడి అనే అద్భుత ప్రథకాన్ని జగన్ తీసుకొచ్చారని, తల్లుల ఖాతాల్లో డబ్బులు జమచేశారని ఆయన గుర్తుచేశారు.నాడు నేడు పేరిట స్కూల్స్ ని అభివృద్ధి చేసారని, పేదల పిల్లలు సిబి ఎస్ సి , ఐబీఎం, ఇంగ్లీషు మీడియంలో చదువుకునే పరిస్థితులు కల్పించారని భరత్ చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినదగ్గర నుంచి పేదలకు తూట్లు పొడిచే కార్యక్రమం జరుగుతోందని భరత్ విమర్శించారు. జగన్ సంక్షేమ పాలనపై దుష్ప్రచారం సాగించి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. అయితే డాక్టర్ వైఎస్ అశీసులతో, ప్రజల దీవెనలతో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. మళ్ళీ జగన్ వచ్చాక పేద బడుగు వర్గాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు.

# బడులకు దూరంగా ధూమపానాలు విక్రయించాలి

ఎస్సై సిహెచ్ భీమరాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర గల కిరణా షాపులను తనిఖీ చేసి బడులకు వంద మీటర్ల దూరంలో ఎటువంటి సిగరెట్ బీడీ గుట్కాలు విక్రయించ రాదని ఇకపై స్కూలు పిల్లలు చదువు ప్రాంతాలకు దగ్గరగా ఉన్న కిరణా షాపుల్లో ఎటువంటి సిగరెట్లు బీడీలు గుట్కాలు అమ్మరాదని విక్రయించినట్లు తెలిస్తే కిరాణా కొట్టు యజమానులపై చర్యలు తీసుకోబడుతుందని ఆయన అన్నారు ప్రతి కొట్టుకు వెళ్లి తనిఖీ చేసి వారికి దీనిపై వివరించడం జరిగింది

## ఉపాధి హామీ పథకం ద్వారా

# పండ్ల తోటలు పెంచే కార్యక్రమం



**నాతవరం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంచే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర హాజరై ఈ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల వవన్ కళ్యాణ్ సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా వండ్ల మొక్కలు పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ ఉషశ్రీ, ఏపిఓ దాసరి కొండాజీ, వీఆర్పీ నూకరాజు, జనసేవ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, నల్లబెల్లి దేముడునాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 2 లక్షలు విరాళం అందించిన భూపాలపట్నం ప్రసాద్ కుమారుడు వెంకట రాకేష్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 2 లక్షల రూపాయలు చెక్కును విరాళంగా భూపాలపట్నం ప్రసాద్ కుమారుడు వెంకట రాకేష్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రాకేష్ మాట్లాడుతూనేను చార్టెడ్ అకౌంట్ గా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 2 లక్షల రూపాయలు విరాళం అందిస్తున్నాననిఈ సందర్భంగా చైర్మన్ జ్యోతుల మణి గారికి కృతజ్ఞతా వందనాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి కాశిబాబు, తోట రవి, తోట గాంధీ, భూపాలపట్నం భూపాలపట్నం ప్రసాద్, ప్రియతమ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంచే కార్యక్రమం

మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి "జంపా వెంకటరమణ"




**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 8 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలో పెంచే కార్యక్రమాన్ని సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం జంప వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలో పెంచడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటలు పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగిన ఐదు ఎకరాల లోపు ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వము ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కూడా నరేష్ సుమ్మర్ల రమణమూర్తి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ దార రత్నం రైతులు సంపత్ లక్ష్మణరావు కూడా కృష్ణారావు పాడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి76వ జయంతి వేడుకలు



**వేపాడ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** అపర భగీరథుడు ఆరోగ్యశ్రీ సృష్టికర్త రైతు బాంధవుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన వేపాడలో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, ఆయన నేటికీ ప్రజల గుండెల్లో మెదులుతూనే ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సేనాపతి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు ఎం జగ్గు బాబు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, మండల సీనియర్ నాయకులు దుల్ల మహేష్, సర్పంచులు మురిపిండి గంగరాజు,బోజంకి రామనాయుడు, కోలా సతీష్, చెలుబోని బాల బాబు,రుద్ర వెంకటరావు,మేలిపాక రమణ, మండల జెసిఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను మండల యువత అధ్యక్షుడు శ్రీను,నాయకులు గండి శ్రీరామమూర్తి, చీపురుపల్లి రమణ,నిరుజోగి శ్రీను,అలబోని పైడి బాబు,ఈగల అప్పారావు,సబ్బి అప్పారావు, ఆదపరెడ్డి ముత్యాల నాయుడు, నాగిరెడ్డిసింహాచలం,నాయకులు కార్యకర్తలు అభిమానుల అధిక సంఖ్యలో పాల్గొని వారి అభిమానం చాటుకున్నారు.

## రైతులకు పండ్లతోట పెంపకానికి ఉపాధి హామీ నిధులు

ఏపీఓ పి. ఆదిలక్ష్మి



**వేపాడ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా రైతులకు పండ్ల తోట పెంపకానికి నిధులు ఇవ్వడం జరుగుతుందని ఏపీఓ పి.ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని కొండ గంగుపూడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో రైతు పొలంలో కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులు 0.25 సెంట్లు నుంచి 5 ఎకరాల లోపు కలిగిన రైతులకు కొబ్బరి, మామిడి, జీడి, సపోటా, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, మొక్కలను ఉపాధి హామీ నిధులు ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మొక్కలు వేసిన మూడు సంవత్సరాల వరకు సంరక్షణ కొరకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చల్ల వెంకటరావు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఎం.చంద్ర రావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో జులై 9 ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ ( జాతీయ విద్యార్థి దినోత్సవం)



**రాజమహేంద్రవరం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** సందర్భంగా 1500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విబాగ్ కన్వీనర్ సత్యసాయి గారు మాట్లాడుతూ జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశం కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యారంగ సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉంది. సాధారణ కార్యకర్తలను సైతం ఉత్తమమైన నాయకత్వ లక్షణాలుగా తయారు చేయగల సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని అన్నారు వివేకానందుని మాటలని స్ఫూర్తిగా జ్ఞానశీల ఏకతలే ప్రత్యేకతలుగా చేసుకుని ప్రతి ఒక్క విద్యార్థినిలో దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థి పరిషత్ పనిచేస్తుందన్నారు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరుల త్యాగాలను ఆదర్శంగా చేసుకుని నిత్యం కూడా జనంలోనీ జ్యోతులుగా జాతి కోసం వెలుగగా అనునిత్యం పనిచేస్తుంటుంది అఖిల భారత విద్యార్థి పరిషత్ మాత్రమే అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ గారు మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర గారు రాజమండ్రి జిల్లా కన్వీనర్ రాఘవ గారు , రాజమండ్రి పార్లమెంట్ కో కన్వీనర్ పడాల నాగరాజు గారు , సతీష్ గారు ,లలిత్ ,రవీంద్ర శివమణి గోపి పూర్ణ అనూష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చేర్మెన్ డైరెక్టర్ వైద్యం శాంతారాం వినతి పత్రం ఇచ్చిన ఉప్పర సంఘము దేవస్థానం నాయకులు


ఉప్పర కుల సంఘం నాయకులకు కూటమి నాయకులు సహకారం అండగా నిలుస్తాం



**జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి సహకారంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె అదికృష్ణమ్మా సహాయ సహకారాలు అందిస్తాం కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం నందు ఇంద్రానగర్ కాలనీకి చెందిన ఉప్పర సంఘము మరియు ఇతర బీసీ కులాల నాయకులు వైద్యం శాంతారాం గారికి వినతి పత్రం అందించడం జరిగింది తిరుమల తిరుపతి దేవస్థానం పోర్టు డైరెక్టర్ వైద్యం శాంతారాం మాట్లడుతూ తన వంతు సహాయ సహకారాలను తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటు పడతానని అన్నారు ఇతర బీసీ కులాలైన అయినటువంటి ఆ వీధి నందు దాదాపుగా 8000 మంది కుటుంబాలు నివసిస్తున్నారు అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉన్నది ఆ దేవాలయమునకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం చేరడానికి ఒక కళ్యాణమట్టపాన్ని నిర్మించవలసిందిగా టీటీడీ బోర్డు డైరెక్టర్ శాంతరమ్ ఆ సంఘం నాయకులు కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప్పర కుల దేవస్థానం అధ్యక్షుడు రాముడు ఉపాధ్యక్షులు చిన్న ఈరన్న కోశాధికారి శాంతమూర్తి శ్రీనివాసులు ఉల్లూరు శ్రీనివాసులు ఇందిరానగర్ చెందిన బీసీ నాయకులు వడ్డెమన్ గోపాల్ మొదలగు నాయకులు పాలుగోన్నారు

## వరి వేసిన రైతులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

వ్యవసాయాధికారిణి ఎం.స్వాతి



**వేపాడ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం ఖరీఫ్ వరి నాట్లు వేసే రైతులందరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ఏం. స్వాతి అన్నారు. మండలంలోని సింగరాయి ఆతవ గ్రామాలలో మంగళవారం పొలం పిలిస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేసిన వరి నారుమడుల యాజమాన్యంపై, అలాగే వరి ఎద పద్ధతిలో వేసిన దాని కలుపు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అలాగే వరికి ఇన్సూరెన్స్ చేయించుకునే రైతులు ఏఐసి ప్రతినిధికి రూ. 200లు బ్యాంకు ద్వారా కట్టవచ్చున్నారు. అలాగే బ్యాంకుల్లో క్రాప్ లోను లేని రైతులు సాగు చేస్తున్న ధ్రువీకరణ పత్రం, వన్ బి, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, తీసుకొని గ్రామాల్లో గల సిఎస్సి బ్యాంకు వివిఎ దగ్గర ఇన్సూరెన్స్ నిమిత్తం రూ.200లు కట్టవచ్చు అన్నారు. ఈ ఇన్సూరెన్స్ కట్టుకునేందుకు ఆగస్టు 15వ తేదీ వరకు అవకాశం ఉందని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు గమనించి తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అక్కునాయుడు, ఏఐసీ ప్రతినిధి ఉమాశంకర్,గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి నోరు అదుపులో పెట్టుకోవాలి

పవన్ కళ్యాణ్ పై జక్కంపూడి అనుచిత వ్యాఖ్యలపై జనసేన నాయకులు ఖండన



**రాజమహేంద్రవరంబీ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ హీరోనని ఆయనను విమర్శించే స్థాయి రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు లేదని జనసేన జిల్లా అధ్యక్షుడు వై శ్రీనివాసు అన్నారు. పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జక్కంపూడి రాజా చేసిన అనుచిత వ్యాఖ్యలను శ్రీనివాస్ ఇతర జనసేన నాయకులు ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం జనసేన నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురంలో భీమవరంలో ప్రజలు, కుడి ఎడమలుగా తన్నితే పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పడ్డాడని జక్కంపూడి మాట్లాడటం గురువింద సామెతను గుర్తుకు చేస్తుందన్నారు. 2009లో రాజమండ్రి రూరల్లో 2014లో రాజానగరంలో జక్కంపూడి విజయలక్ష్మి పోటీ చేసినప్పుడు ప్రజలు కుడి, ఎడమలుగా తన్నితే వారు ఇంట్లో పడ్డారని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు హుందాతనంగా ఉండాలని, అనుచితంగా మాట్లాడడం నాయకుల లక్షణం కాద న్నారు. ఒక్కసారి అవకాశం అంటూ రాష్ట్రంలో 2019లో అధికారం చేపట్టి అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శిం చారు. రాజానగరం నియోజకవర్గంలోను గత ఐదేళ గా ఎలాంటి మంచినీరు, రోడ్లు, గృహ నిర్మాణం వంటి మౌలిక వసతులను అభివృద్ధినీ, సంక్షేమాన్ని గాలికి వదిలేసారని, సహజ వనరులు అయిన ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ యదేచ్ఛగా దోచుకున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో బత్తుల తన కన్నా ఒక ఓటు అధికంగా తెచ్చుకున్న రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేసిన జక్కంపూడి రాజా 34 వేల ఓట్లు బత్తులకు మెజారిటీ వస్తే ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. పిఠాపురాన్ని పవన్ కళ్యాణ్ అభివృద్ధి చేయలేదని విమర్శించిన పిఠాపురం నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో రోడ్లు, మంచినీరు, ఆస్పత్రులు మౌలిక వసతులు నిర్మాణం చేస్తున్నారని, రాష్ట్రంలోనే అభివృద్ధిలో రెండో స్థానంలో ఉందన్నారు. జక్కంపూడి కుటుంబీకులకు జనసేన పార్టీలో స్థానం లేనందు వలన పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, పార్టీ తలుపులు తెరిస్తే జిల్లా నుంచి జనసేనలోకి వచ్చే మొట్టమొదటి కుటుంబం జక్కంపూడి దేనని ఎద్దేవా చేశారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి మాట్లాడుతూ జక్కం పూడి కుటుంబం రాజానగరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలను బతిమిలాడు కుంటే 2019లో రాజాకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే 2024 లో ఎందుకు ఓడిపోయారన్నారు. జగన్ సొంత చెల్లిని, తల్లిని రోడ్డున పడేసిన వ్యక్తి అని, అలాంటి నాయకుడి పార్టీలో ఉన్న జక్కంపూడి కి రాజకీయాల్లో హుందాతనం తెలియదన్నారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జాము సత్యనారాయణ, నరసింహమూర్తి, ప్రసాదు. ఎస్ కే భాషా వల్లి తదితరులు పాల్గొన్నారు.

# పంటలు సాగు చేసిన ప్రతి ఒక్కరూ రైతు బీమా చేయించుకోవాలి



**పుల్లలచెరువు జూలై 8 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని నారజముల తండా మరియు రాచకొండ గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ వి.గోపి కృష్ణ మాట్లాడుతూ పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు అలాగే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాలు లిస్ట్ లో పేరు లైని రైతులు మీ రైతు సేవా కేంద్రం లో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ నీ కలిసి కొత్తగా అర్జీ పెట్టుకోవాలని తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు ప్రభుత్వం విడుదల చేసింది అని తెలిపారు ఇందులో భాగంగా పి ఎం ఎఫ్ బి వై (పంట కోతల ఆధారిత ఇన్సూరెన్స్) దీని క్రింద ఆరు రకాల పంటలు అనగా వరి, కంది, నువ్వులు, మినుములు, సజ్జలు, మిరప పంటలకు ఆర్డబ్ల్యూబిసిఐఎస్ ఇన్సూరెన్స్ (వాతావరణం ఆధారిత ఇన్సూరెన్స్) ఇందులో రెండు రకాల పంటలు పత్తి, వేరుశనగకు ఇన్సూరెన్స్ వర్తింపబడుతుందన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు ఎకరానికి కంది రూపాయలు 430 ,వరి రూ 860, మిరప రూ 4500, మినుము రూ 205, నువ్వులు రూ 180 చెల్లించి తమ పేర్లను క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించుకోవలసినదిగా తెలిపారు .ఖరీఫ్ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని మరియు కౌలు రైతు రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి %జజ=జ% కార్డులు తీసుకోవలసినదిగా తెలియజేశారు సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు ఇతర పథకములకు అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది కనుక కౌలు తీసుకున్న రైతు సోదరులందరూ సిసిఆర్సి కార్డులను తీసుకోవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో %ూజూూ% మంత్రు కోటేశ్వరరావు నాయక్,%=ూఖ% సిబ్బంది శాంతి బాయి, హనుమంతరావు నాయక్ మరియు రైతులు పాల్గొనారు .

## ప్రసన్న పై ఆగ్రహించిన మహిళా జనం - అరెస్ట్ చేయాలంటూ కోవూరు దిగ్బంధనం




**కోవూరు జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ప్రసన్న డౌన్ డౌన్ అన్న నినాదాలతో కోవూరు ప్రతిధ్వనించింది. సభ్య సమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై ప్రసన్న చేసిన అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ వందలాదిగా మహిళలు ప్ల కార్డులు చేతపట్టుకొని రోడెక్కారు. ఆగ్రహించిన మహిళా జనం ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలన్న డిమాండ్ చేశారు.మహిళలను కించపరిచే ప్రసన్న దుష్ట చేష్టలను నిరసిద్దాం.. స్త్రీలను కించపరిచే నీచ సంస్కృతికి సమాధి చేద్దామంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రసన్నా నీకు అక్క చెల్లెళ్ళు లేరా .. మహిళలను కించపరిచే నీ శిఖండి చేష్టల మానవా%ౌా% అన్న నినాదాలతో శాపనార్ధాలు పెట్టారు. మహిళలను కించపరిచే దిగజారుడు రాజకీయాలు చేసే క్యారెక్టర్ లెస్ ప్రసన్నను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కోవూరు జనం ఛీ కొట్టినా నిన్ను చిత్తూ చిత్తుగా ఓడించినా నీకు బుద్ధి రాలేదా.. ప్రశాంతమ్మ జోలికొస్తే సమాధి కడతాం ప్రసన్నను హెచ్చరించారు.

## జల జీవన్ మిషన్ పనులు పరిశీలన

క్వాలిటీ కంట్రోల్ డిఈ రమణ ప్రభాత్



**వేపాడ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వేపాడ, పాటూరు, ఓబులయ్యపాలెం గ్రామాలలో రూ. 50 లక్షల రూపాయలతో చేపట్టిన జలజీవన్ మిషన్ లో వేసిన పైపులైను కొళాయి పాయింట్ల పనులను విజయనగరం క్వాలిటీ కంట్రోల్ డి ఈ రమణ ప్రబాత్ మంగళవారం పరిశీలించారు. వేపాడలో రూ. 23.50 లక్షల నిధులతో 222 కొళాయి పాయింట్లు, అలాగే పాటూరులో రూ.17.10 లక్షల నిధులతో 285 కుళాయిలు, ఓబులయ్యపాలెం గ్రామంలో రూ.10.70 లక్షల నిధులతో 161 కుళాయిలను క్వాలిటీ కంట్రోల్ టీం అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె ఆర్ వి పైడిరాజు, క్వాలిటీ కంట్రోల్ ఏఈలు రాజేష్ కార్తీక్ లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వి.దేవి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పంచాయితీగా ఎంపికయ్యేందుకు కృషి చేయండి

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ






**వేపాడ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9 అంశాల్లో ఒక అంశం నుండి అవార్డు పంచాయతీగా ఎంపిక అయ్యేందుకు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం పంచాయితీ పురోగతి సూచిక అనే అంశంపై పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏ ఎన్ ఎం లకు,9 రకాల థీమ్ లపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రకాల అంశాలైన 1) పేదరికం లేని జీవనోపాదులు గల గ్రామంగా 2) ఆరోగ్యవంతమైన గ్రామంగా, 3) బాల స్నేహ పూర్వక గ్రామంగా, 4) నీటి సమృద్ధి గల గ్రామంగా, 5) పరిశుభ్రమైన పచ్చదనం గల గ్రామంగా, 6) స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల గల గ్రామంగా, 7) సామాజిక న్యాయం సామాజిక భద్రత గల గ్రామంగా 8) మంచి పరిపాలన కలిగిన గ్రామంగా 9) మహిళ స్నేహపూర్వక గ్రామంగా అనే అంశాల్లో ఏదో ఒక అంశంలో మన మండలం నుండి అవార్డుకు అర్హత కలిగిన లిస్టులో ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. అవార్డు పొందిన గ్రామపంచాయతీకి రూ,1 కోటి రూపాయలు. అభివృద్ధినిధులు విడుదలవుతాయన్నారు. ఈ అవకాశాన్ని పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, మండల స్థాయి అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు


పుల్లలచెరువులో వైఎస్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి






**పుల్లలచెరువు జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన జనహృదయనేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర రెడ్డి 76వ జయంతిని యర్రగొండపాలెం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ విగ్రహానికి మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పుల్లలచెరువులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్, పంపిణీ చేశారు.. వైసీపీ నాయకులు జిల్లా సెక్రెటరీ రఘు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు. ఆయన పాలనలో పేదలకు హక్కులు కలిగాయి. పేదల ఆరోగ్య రక్షణకు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు స్కాలర్షిప్‌లు, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అద్భుత పథకాలు అందించారు. రాష్ట్ర చరిత్రలో ప్రజల కోసం తపించిన నేతగా వైఎస్ రాజశేఖరరెడ్డి పేరే చిరస్థాయిగా మిగిలిపోతుంది, అని అన్నారు.అలాగే వైసీపీ తమ్మినేని సత్తిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ అర్ జీవితం ప్రతి కార్యకర్తకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేదవాడి బ్రతుకును మార్చిన సంక్షేమ పథకాల రథసారధి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా అలాగే ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేదల హృదయాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా స్థిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సెక్రెటరీ రఘు. కోటిరెడ్డి. తమ్మినేని సత్తిరెడ్డి. భూమి సుబ్బారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. దోమల వెంకటేశ్వర్లు కంచర్ల దినేష్. కొండలు. ఖాసిం వలి ఎంపీపీడీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## అమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన : మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు



**చిలకలూరిపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** అమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీ పుట్టినరోజున ఒక మొక్క నాటండి కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన స్వయంగా మొక్కను నాటి, అమ్మి ఫౌండేషన్ చేపట్టిన ఈ పర్యావరణ పరిరక్షణ ఉద్యమాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఇలాంటి సామాజిక చొరవలు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచే విధంగా సాగాలి. ప్రతి పౌరుడు మొక్క నాటే అలవాటు ఏర్పడితే, మన పట్టణాలు మళ్లీ పచ్చగా మారతాయి" అని అన్నారు. అమ్మి ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ షేక్ అఫ్రోజ్ మాట్లాడుతూ, నేటితో కలిపి ఒక నెల వ్యవధిలోనే 30 మొక్కలు నాటినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తమ ఫౌండేషన్ కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేతన్, అజీజ్, ఆషిక్ రోషన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ముద్రగడ పద్మనాభం




**జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్యవంతమైన యువత రక్తదానం ద్వా.రా అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని మాజీ మంత్రి వైసిపి పిఏసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అన్నారు 76వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ లో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముద్రగడ పద్మనాభం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రమాదాలకు భారీన పడిన వారికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, జడ్పిటిసిలు బేహర రాజేశ్వరి, గొల్లు దివానం, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, బెహరా దొరబాబు, బదిరెడ్డి గోవింద్, గొల్లపల్లి సురేష్, వాసిరెడ్డి జమీల్, సకురు గుర్రాజు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

బుధవారం 09-07-2025

# కృష్ణమ్మకు జల హారతి జలాలే మన సంపద

నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా
జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు
నిండటం శుభపరిణామం
రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను
ప్రార్థించా...ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంలి
సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు
వాడుకుంటే సస్యశ్యామలంలి
భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాంలి
రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్
హామీలన్నీ అమలు చేస్తున్నాం...అభివృద్ధికి
కులం, మతం ఆటంకిగా మారకూడదులి
నీటి వినియోగదారులతో సమావేశంలో
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని
దర్శించుకుని ప్రత్యేక పూజలు
కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం..గేట్లు
ఎత్తి నీటిని దిగువకు విడుదల







**శ్రీశైలం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

### నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది

నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్ల మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

మరో వారంలో జీడిపల్లికి నీళ్లు

నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

### పోలవరం వల్లే సీమకు నీళ్లు

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

### సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ అని సభలో ఆయన ప్రసంగించారు.

# మహిళలపై తనకున్న చులకనభావానికి జగన్ కట్టుబడ్డాడు : ప్రత్తిపాటి



ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యల్ని ఆయన కుటుంబసభ్యులు కూడా హర్షించరు.

వేమిరెడ్డి కుటుంబం చేతిలో ఓడిపోయాయనన్న
అవమానంతోనే వైసీపీనేత తన అక్కసు వెళ్లగక్కాడు

**చిలకలూరిపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా కొందరు వైసీపీనేతల ప్రవర్తనలో ఏమాత్రం మార్పురాలేదు. స్త్రీలను పూజించే సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన భూమిలో పుట్టామనే విషయం మరిచి అత్యంత హేయంగా మాట్లాడుతున్నారు. సోదరి వరసయ్యే టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీనేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అతని మానసిక స్థితికి అద్దం పడుతున్నాయి. తన ఓటమికి కారణమయ్యారన్న అక్కసుతోనే వేమిరెడ్డి కుటుంబంపై ప్రసన్నకుమార్ రెడ్డికి అసూయ. ఆవుచేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా అన్నట్టు.. జగనే తల్లిని, చెల్లిని అవమానించి కక్షతీర్చుకుంటుంటే ఆయన అనుమాయులు మహిళల్ని గౌరవిస్తారా? ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యల్ని ఖండించకుండా, ఆడవాళ్లపై తనకున్న చులకన భావనకు జగన్ కట్టుబడ్డాడు. తన ప్రభుత్వంలో తన పార్టీ వారు మహిళల్ని తూలనాడినప్పుడు ముఖ్యమంత్రిగా ఉండికూడా జగన్ స్పందించలేదు. అమరావతి మహిళల్ని తన సాక్షి ఛానల్ లో అనరాని మాటలన్నప్పుడు ఆయన నోరెత్తలేదు. ఇవన్నీ జగన్ నరనరాల్లో గూడుకట్టుకున్న మహిళా వ్యతిరేకతకు నిదర్శనాలు కావా? పేరులో ఉన్న ప్రసన్నత.. వైసీపీ నేత ప్రవర్తనలో లేకుండా పోయింది. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యల్ని ఆయన కుటుంబంలోని మహిళలు కూడా సహించరు. మహిళల్ని గౌరవించని వారు....వారికి ఏం న్యాయం చేస్తారో, ప్రజలకు ఏం సాయం చేస్తారో అందరూ ఆలోచించుకోవాలి. జగన్ అసమర్థత.. చేతగానితనం.. డబ్బుపిచ్చితో సాగించిన కల్తీమద్యం వ్యాపారం ఎందరో ఆడబిడ్డలకు పసుపు-కుంకుమలు లేకుండా చేసింది. ఆయన పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై దాడులు..అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి. వైసీపీ ప్రభుత్వం మహిళల ఉసురుపోసుకుంది కాబట్టే.. చిత్తుచిత్తుగా ఓడిపోయి పతనం అంచులకు చేరింది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# రాజన్నా మీకు సాటి మరెవరూ లేరన్నా

చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.
ఇంచార్జి ఏం.రాధాకృష్ణ..



**చిలకలూరిపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమ పథకాల అమలులో కానీ, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడంలో కానీ రాజన్నా మీకు సాటి మరి ఎవరు లేరన్నా అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ కొనియాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవానీ వెంకటేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాధాకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణ గల కాంగ్రెస్ యోధుడు రైతుల కష్టాలు బాధలు సమస్యలు సంక్షోభాలు తెలుసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపిన ఉదయభానుడు పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల వారిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న రీతిలో ఉన్నత విద్యావంతులు గాను ఉద్యోగులుగాను తీర్చిదిద్దిన పేద ప్రజల బ్రహ్మ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు .రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి తనకు రాజకీయ ఉన్నతి కల్పించిన గాంధీ నెహ్రూ కుటుంబం రుణం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసి అంకిత భావంతో ప్రయత్నం చేసిన ఉన్నత విలువలు గల ఆదర్శ నాయకుడు రాజన్న అన్నారు. రాజన్న ఆశయం సాధించబడాలంటే మనస్పర్థలతో చిన్న చిన్న సమస్యలతో పార్టీకి దూరమైన సనాతన సాంప్రదాయ కాంగ్రెస్ వాదులారా కాంగ్రెస్ మాత పిలుస్తుంది రండి కదలిరండి తరలి రండి అనే నినాదంతో ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి సేవలను రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు హాజీ షేక్ సలాం, షేక్ నసురుద్దీన్, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చే రెడ్డి శ్రీరామి రెడ్డి కొవూరి శ్రీధర్, ఎర్రగళ్ల రవి, రెడ్డెం నర్సిరెడ్డి, రైతు నాయకులు బొడ్డపాటి రామకోటేశ్వరరావు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శికారుచోల స్వప్న కుమార్ జొన్నల రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం పల్లె పోగు రాజు దాసరి శ్యాంబాబు మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, రాహుల్ సేన నాయకుడు షేక్ లాలు,మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ షేక్ ఖాజా బుడే, షేక్ ముజీబ్ , బీ.సీ నాయకులు కొండెబోయిన శ్రీనివాసరావుపెదలెంక వెంకటేశ్వర్లు ఉన్నవ కాశయ్య విద్యార్థి సంఘ నాయకులు షేక్ బాషా, నాగులపాటి శ్రీనివాస్ , పేరం చందు రాజుపాలెం చిందులు నాయకత్వంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు బాంధవుడు ఆరోగ్యశ్రీ సృష్టికర్త వైయస్ రాజశేఖర్ రెడ్డి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**శంకవరం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రైతు బాంధవుడు ఆరోగ్యశ్రీ సృష్టికర్త పేద ప్రజల హృదయాధినేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. 76వ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండలంలో ఓమ్మంగి, ప్రత్తిపాడు గ్రామాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో గిరిబాబు కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. గిరిబాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, జల యజ్ఞం, ఫీజు రియంబర్స్మెంట్ అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవానికి నేనున్నానంటూ భరోసా ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డిని ఆయన మరణించిన ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. ఓమ్మంగి సర్పంచ్ తుమ్మల భవాని పేదలకు ఏర్పాటుచేసిన చీరలు పంపిణీ కార్యక్రమాన్ని గిరిబాబు ప్రారంభించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, జడ్పిటిసి బెహరా రాజేశ్వరి, ఎంపీపీ గొళ్ల కాంతి సుధాకర్, దలే చిట్టిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పండ్లతోట పెంపకానికి ఉపాధి హామీ నిధులు. టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు



**తుగ్గలి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా రైతులకు పండ్ల తోట పెంపకానికి నిధులు ఇవ్వడం జరుగుతుందని తుగ్గలి మండల టిడిపి కన్వీనర్ తిరుపాల్నాయుడు అన్నారు. మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో రైతు పొలంలో మామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులు 0.25 సెంట్లు నుంచి 5 ఎకరాల లోపు కలిగిన రైతులకు కొబ్బరి, మామిడి, జీడి, సపోటా, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, మొక్కలను ఉపాధి హామీ నిధులు ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హత ఉన్న రైతులు ఏపీవో వారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చల్ల వెంకటరావు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఎం.చంద్ర రావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**అచ్చుతాపురం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** మడుతూరు గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబం గుడాల పైడితల్లి (గుడాలు ఏసు భార్య) అనారోగ్యంపాలు కావడంతో ఆమె ఆర్థిక స్థోమత సహకరించకపోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఎలమంచిలి శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారిని సంప్రదించడంతో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆమెకు నేడు 25వేల రూపాయల చెక్కును అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎవరూ కూడా అనారోగ్య సమస్యలు వస్తే అధైర్య పడవద్దని మీ అందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవేణి పాల్గొన్నారు

# ప్రసన్న కుమార్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం -ఆగ్రహించిన మహిళా జనం



**బుచ్చిరెడ్డిపాలెం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ప్రసన్న డౌన్ డౌన్ అన్న నినాదాలతో బుచ్చిరెడ్డిపాలెం ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు వెంకట్ కిషోర్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై ప్రసన్న చేసిన అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ మహిళలు, యువకులు రోడెక్కారు. ఆగ్రహించిన మహిళా జనం ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలన్న డిమాండ్ చేశారు.మహిళలను కించపరిచే ప్రసన్న దుష్ట చేష్టలను నిరసిద్దాం..స్త్రీలను కించపరిచే నీచ సంస్కృతకి సమాధి చేద్దామంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రసన్నా నీకు అక్క చెల్లెళ్ళు లేరా .. మహిళలను కించపరిచే నీ శిఖండి చేష్టల మానవా%ర్‌% అన్న నినాదాలతో శాపనార్థాలు పెట్టారు. మహిళలను కించపరిచే దిగజారుడు రాజకీయాలు చేసే క్యారెక్టర్ లెస్ ప్రసన్నను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జనం ఛీ కొట్టినా నిన్ను చిత్తూ చిత్తుగా ఓడించినా నీకు బుద్ధి రాలేదా.. ప్రశాంతమ్మ జోలికొస్తే సమాధి కడతాం ప్రసన్నను హెచ్చెరించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి దిష్టిబొమ్మ బుచ్చిరెడ్డిపాలెం బస్టాండ్ సెంటర్లు దగ్ధం చేశారు.

# శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**జూలై 8 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం... ఆరవ అష్టాదశ శక్తిపీఠం... ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం మంగళవారం ఉదయం 12.40 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకువెళ్లిన అర్చకులు. ఆలయంలో ప్రథమంగా రత్నగర్భ గణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ముఖ్యమంత్రి గారు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్ర హెూమం పూర్ణాహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, దేవదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఆలయ ఈవో శ్రీనివాసరావు, జేఈవో, పిఆర్వోలు, శ్రీశైలం మండల ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి,,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏడాది పాలన రాష్ట్రప్రగతికి బాటలు వేసింది: ప్రత్తిపాటి.

పట్టణంలోని పలువార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగులో పాల్గొన్న మాజీమంత్రి.



**చిలకలూరిపేట జూలై 8 (అఖండ భూమి న్యూస్):** జగన్ విధ్వంస విద్వేష పాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడంతో పాటు ప్రజల సంతృప్తి... రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేలా ఏడాదిలో కూటమిప్రభుత్వం గొప్పవిజయాలు సాధించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. మంగళవారం ఆయన పట్టణంలోని 34, 35 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమై, కూటమిప్రభుత్వ ఏడాది ప్రగతిని వివరించారు. అంతకు ముందు పార్టీ శ్రేణులతో సమావేశమై కూటమిప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడంపై వారికి దిశానిర్దేశం చేశారు.

### కాలర్ ఎగరేసి గర్వంగా చెప్పుకుందాం..

జగన్ ఐదేళ్లలో సాధించలేనిది.. చంద్రబాబు ఏడాదిలోనే సాధించారని, కూటమిప్రభుత్వ సుపరిపాలనను ప్రజలకు అర్థమయ్యేలా పార్టీ శ్రేణులు వివరించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ నాయకుల్లా మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసగించలేదని.. అందరం గర్వంగా చెప్పుకునేలా మన నాయకుడు సంవత్సరంలోనే ఎన్నో మంచిపనులు చేశారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ప్రతి కార్యకర్త.. నాయకుడు కాలర్ ఎరగేసి గర్వంగా చంద్రబాబు చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగన్ దుర్మార్గపాలన ఆనవాళ్లు చెరిపేయడంతో పాటు.. ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసేలా చంద్రబాబు ఏడాదిపాలన ఉందన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టి, సరికొత్త నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి బాటలు వేశాయని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ శ్రేణులు ఐక్యంగా ఉండి.. ప్రభుత్వ పనితీరుని ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంత అవసరమో వారికి అర్థమయ్యేలా చెప్పాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి కార్యకర్త.. నాయకుడు శాశ్వత అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రజలతో పాటు కార్యకర్తలకు ఎలా మేలు చేయాలో చంద్రబాబు, లోకేశ్ లకు బాగా తెలుసునన్న ప్రత్తిపాటి.. ఇప్పటికే వారు ఆ దిశగా ఆలోచన చేశారని చెప్పారు.

# వ్యాధి నిరోధక టీకాల అధికారి ఆకస్మిక తనిఖీ



**అచ్చుతాపురం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను వైద్యాధికారి డాక్టర్ రవిబాబును అడిగి తెలుసుకొని సంతృప్తిని తెలియజేసారు. లాబ్ ను సందర్శించి మలేరియా, టి.బి పరీక్షలు గురించి టెక్నిషియన్ గణేష్ ను అడిగి రికార్డ్స్ పరిశీలించారు, వ్యాధినిరోధక టీకాలు, మందులు పరిశీలించి వివరాలు ఫార్మసిస్ట్ ఇందిరాని అడిగి సంతృప్తిని వ్యక్తపరిచారు.అన్ని మాతృ శిశు సంరక్షణ సేవల లక్ష్యాలను శతశాత%శీ% పూర్తిచేయానని తెలియజేసారు. అనంతరం ఆశ డే కార్యక్రమంలో పాల్గొని అందరు గర్భిణీ స్త్రీలు కిల్కారి మొబైల్ అకాడమీకి ఫోన్ చేసి వారి సూచనలు పాటించాలని, వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాలను శత శాతం పూర్తి చేయాలని తెలియజేశారు. జిల్లా గణాంకాధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ కిషోర్ బాలికలు, బడి ఈడు పిల్లల్లో రక్తహీనత లేకుండా చూడాలని అదే విధంగా కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు శాశ్వత పద్ధతులు గురించి అవగాహన కల్పించా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాస్,ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమా మహేష్, సిబ్బంది లక్ష్మీ, శిరీష నాగేశ్వరరావు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 09-07-2025

## బి ఎల్ ఓ లకు ఒక రోజు శిక్షణ



**జి.మాడుగుల, జూలై 8 (అఖండ భూమి న్యూస్):** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు ప్రకారం నోడల్ అధికారి చెల్లయ్య, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) అందరికీ ఒకరోజు శిక్షణ తహశీల్దార్ కార్యాలయం లో మంగళ వరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్. రాజ్ కుమార్ గిడ్డి, మాస్టర్ ట్రైనీస్,ఆర్ ఐ లు పాల్గొన్నారు.

## నూతన సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు గా మోర్తాడ్ లింబాద్రి ( బద్రి ) ఏకగ్రీవ ఎన్నిక



**బాల్కొండ నియోజకవర్గం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** గతంలో ఎన్నికైన 5 సార్లు ఏకగ్రీవంగా ఎన్నిక నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ బడా భీంగల్ గ్రామం లో గ్రామ అభివృద్ధి కమిటీలు మోర్తాడ్ లింబాద్రి ( అలియాస్ బదిలీ ) మాస్ ఎంట్రీ బడా భీమ్ గల్ గ్రామ నూతన సర్వ సమాజ్ అధ్యక్షుడిగామోర్తాడ్ బద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడు గా వెన్ను ప్రకాష్ నీ ఎన్నుకున్నారు.మోర్తాడ్ బద్రి గ్రామ కమిటీలో ఏకగ్రీవంగా ఐదవ సరి ఎన్నికవ్వడం జరిగింది. గ్రామ అభివద్ధి కి తన తోడ్పాటు ఏళ్ల వేళలా ఉంటుంది అని గ్రామ ప్రజలు పడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంకింక్షారు,గ్రామ కమిటీ సభ్యులుగా కిషన్,సాయి బాబా,రాజ్ కుమార్ అశోక్,సునీల్,గణేష్, వేణు,అనిల్, కిరణ్,మురళీ హనుమండ్లు తదితరులు ఉన్నారు అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ గ్రామంలో ఏ పని అయినా నా వంతు సాయం చేస్తానని అన్ని వర్గాలకు సమానంగా చూస్తానని నా పదవి కాలంలో ఎవ్వరికి అన్యాయం జరగకుండా చూస్తానని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు లింబాద్రి చెప్పడం జరిగింది విలేజ్ కమిటిలో ఉన్న సభ్యులందరూ పక్షపాతం లేకుండా పని చేస్తామని సభ్యులందరూ గ్రామంలో ఏకగ్రహంగా ఎన్నికైనారు గ్రామంలో ఎవ్వరికి నిరాశపరచమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు

## దోమకొండ వన మహోత్సవంలో పాల్గొన్న అధికారులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూలై 8 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రంలో వన మహోత్సవంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎం జ్యోతి, మండల పరిషత్ అధికారి ఎన్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దోమకొండ లోని బాలికల గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇందులో భాగంగా పరిశుభ్రం గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, చుట్టూ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేవిధంగా అట్టివ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అన్ని గ్రామ పంచాయతీ వివోలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో తీసుకోవాల్సిన పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం గురుకుల పాఠశాలలో భోజనాల నాణ్యత పై పరిశీలించి విద్యార్థులతో భోజనాలు చేశారు. ఇందిరా మహిళా శక్తి పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మహిళా శక్తి సభ్యులు, ఏపీవో, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి. ఎం. గోదామును మంగళవారం పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పాటిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా ఈ రోజు ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనీల్ నాయబ్ తహసీల్దార్ , తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాల నిండిన మహిళలను మహిళా సంఘంలో సభ్యత్వం అందించాలి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ఇందిరామహిళా శక్తిలో భాగంగా కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం మంగళవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వాన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ. మహిళా శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకోవాలి తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారు. ఇక ముందు కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయి ఇంకా బాగా పనిచేయాలని తెలియజేశారు. ముఖ్యంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ ను 100% పూర్తి చేయాలని సూచించారు. డ్రోన్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ సంబంధ ఎరువులు, పురుగు మందులు పిచికారు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, డిఆర్డిఓ సురేందర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, డిపిఎం ఫైనాన్స్ రాజయ్య, ఎంపీడీవో ఎఫ్సిబా, మండల సమాఖ్య ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూప,సంజీవులు, వివో ఏలు మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షులు గోదావరి,కార్యదర్శి సరస్వతి, కోశాధికారి పూజా, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిర



**బెల్లంపల్లి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 7 గురికి శుక్లాలను గుర్తించి వారిని ల్లయన్స్ ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారని క్లబ్ ప్రెసిడెంటు లయన్ దాసరి అరుణ సుందరి,సెక్రటరీ లయన్ ఆదర్శ్ వర్ధన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలాంటి సేవలు చేయడానికి ముందు ఉంటా అని కంటి పరీక్ష నిపుణులు లైన్ కొంకటి అంజయ్య చెప్పడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమం శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

## చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టిన భీంగల్ మున్సిపల్ కమిషనర్



**బాల్కొండ నియోజకవర్గం జూలై 8 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ వద్ద మొక్కలు నాటడం కార్యక్రమం చేపట్టిన మని భీంగల్ మున్సిపాల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలను నాటడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ మనం ఎంతో ఉత్సాహంతో చెట్లని నాటుతున్నాము దీనికి కాపాడుకోవడం మన బాధ్యతగా అనుకున్నప్పుడే ఇవి పెరుగుతాయి అని రాష్ట్ర ప్రభుత్వం చెట్టు నాటడం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని భీంగల్ కమిషనర్ గోపు గంగాధర్ ప్రజలకు ఉద్దేశించి చెప్పడం జరిగింది ఇవ్వాల నాటిన మొక్క రేపటి దినంలో చెట్టు అయి మనకు నీడ ఇచ్చి కాపాడుతుందని చెప్పుకువచ్చారు మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుందని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెప్మా జలజ మేడం సిబ్బంది వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది భీంగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ కన్నే సురేందర్ ప్రేమలత భీంగల్ కాంగ్రెస్ పార్టీ మండల భద్ర స్వామి పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య యూత్ నాయకుడు డి నాగేందర్ బాబు వాకా మహేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన హొటల్ ఇది

### ఒక్కరోజు బస చేయాలంటే ఆస్తులమ్ముకోవాలి.. అప్పులూ చేయాలి!



**రంగారెడ్డి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచం మారిపోతుంది. ఊహించినంత స్థాయిలో అభివృద్ధి చెందుతోంది. ఒకప్పుడు ఎందుకు అనే ప్రశ్న ఇప్పుడు అవసరం అనే సమాధానం ఇస్తున్నది. ఇప్పుడు అవసరమైపోయినది ఒక వ్యాపార వస్తువుగా మారిపోయింది. వెనుకటి కాలంలో బయట తిండ్లు తినేవారు కాదు. బయట ఉండడానికి ఇష్టపడేవారు కాదు. ఇప్పుడు అలా కాదు.. బయట తిండి ఒక అలవాటు అయిపోయింది. బయట హొటల్స్ లో ఉండిపోవడం ఒక ఫ్యాషన్ గా మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా హొటల్ బిజినెస్ లక్షల కోట్లకు చేరుకుంది. ఆతిధ్యరంగంలో హొటల్స్ దే ప్రముఖ పాత్ర. అందుకే పెద్ద పెద్ద సంస్థలు హొటల్ నిర్వహణ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రపంచంలో అన్ని దేశాలలో పెద్దపెద్ద హొటల్స్ ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద హొటల్ ఒకటి నిర్మితమైంది. అందుబాటులోకి కూడా వచ్చింది. ఇంతకీ ఆ హొటల్ ఎక్కడ ఉంది? అందులో ఒక్కరోజు బస చేయడానికి ఎంత ఖర్చవుతుంది? అనే విషయాలపై ప్రత్యేక కథనం.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన హొటల్ గా అట్లాంటిస్ ది రాయల్ పేరుపొందింది. ఇది దుబాయ్ లో నిర్మితమైంది.. అప్పట్లో జరిగిన ఈ హొటల్ ప్రారంభ వేడుకలకు బియాన్స్ అదిరిపోయే ప్రదర్శన ఇచ్చింది. జే %-% జెడ్, కెండాల్ జెన్నర్, హేలీ బెయిలీ, రెబెల్ విల్సన్ వంటి తారలు హాజరయ్యారు. దుబాయ్ లోని అత్యంత విలాసవంతమైన ప్రాంతాలలో ఒకటైన పామ్ జుమైరా వెలుపల ప్రాంతంలో ఈ హొటల్ నిర్మించారు. ఇది 43 అంతస్తులలో ఉంది.. ఈ హొటల్ ద్వారా దుబాయ్ స్కై లైన్, అరేబియా సముద్రాన్ని సరికొత్తగా ఆస్వాదించవచ్చు. ఈ హొటల్ లో ఉన్న రాయల్ మాన్షన్ అత్యంత ప్రత్యేకమైనది. పేరుకు తగ్గట్టుగానే ఇది రాయల్ లాగా ఉంటుంది. ఇందులో ఒక్కరోజు రాత్రికి బస చేయాలంటే దాదాపు ?85 లక్షలు ఖర్చు పెట్టాలి. పన్నులు దీనికి అదనం. గతంలో ఈ రికార్డు లాస్ వేగాస్ లోని "ది ఎంపతి" హొటల్ పేరు మీద ఉండేది. ఈ హొటల్లో ఒక సూట్ లో బస చేస్తే దాదాపు ?50 లక్షల దాకా చెల్లించాల్సి ఉండేది.

### ఫైవ్ స్టార్ రేటింగ్ సొంతం

అట్లాంటిస్ రాయల్ 5 స్టార్ రేటింగ్ అవార్డు సొంతం చేసుకుంది. గత ఏడాది ఫోర్బ్స్ ట్రావెల్ గైడ్ స్టార్ అవార్డులలో ఫైవ్ స్టార్ పురస్కారం దక్కించుకుంది. అంతేకాదు క్రిస్టియానో రోనాల్డోను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించింది. ఇటీవల ఈ హొటల్లో కంటెంట్ రైటర్ అలానా పాండే బస చేశారు. తాను బస చేసిన రూమ్ ను వీడియో తీశారు. ఆమె బస చేసిన రూమ్ లో నాలుగు బెడ్ రూమ్ లున్నాయి. స్టీమ్ బాత్రూంలు ఉన్నాయి. సినిమా థియేటర్, లైబ్రరీ, ప్రైవేట్ బార్, గేమ్ రూమ్ వంటివి ఆ రాయల్ సూట్ లో ఉన్నాయి. ఈ రాయల్ సూట్ నుంచి ఏపుగా పెరిగిన ఆలివ్ చెట్లను చూడటం ఒక చక్కటి అనుభూతి.

### మొత్తం 795 గదులు

ఈ హొటల్లో మొత్తం 795 గదులు ఉన్నాయి..సూట్ లు, పెంట్ హౌస్ లు అదనం. ఈ హొటల్ నిర్మాణానికి 13,282 కోట్లు ఖర్చయ్యాయి. అంతర్జాతీయ చెఫ్ లు ఇందులో పని చేస్తున్నారు. ఈ హొటల్లో 17 ప్రపంచ స్థాయి రెస్టారెంట్లు ఉన్నాయి.. ఈ హొటల్ లో బస చేయడం సామాన్యులకు సాధ్యం కాదు. మధ్యస్థాయి వారికి కూడా సాధ్యం కాదు. శ్రీమతులకు మాత్రమే ఈ హొటల్లో బస చేసే అదృష్టం ఉంటుంది.

## కానరాని స్థలాలు... కనుమరుగు చేస్తున్న కార్పొరేటర్లు





ప్రభుత్వాస్తులను ఓట్ల కోసం ధారాదత్తం ..

కార్పొరేటర్లపై అంతర్గత తిరుగుబాటు చేస్తున్న ప్రజలు...

పాలకుల వైఖరిపై మీడియా మూడో కన్ను..



**రంగారెడ్డి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని చెరువులు కుంటలలో పరిరక్షించడానికి గత రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువుల మరమ్మత్తు చేసి మినీ ట్యాంక్ బండ్లను అల్లాదకరంగా ఏర్పాటు చేయాలని ప్రజలకు వాతావరణం ప్రశాంతంగా ఉండడానికి కట్టకు ఇరువైపులా పూల మొక్కలు చెట్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది, అలాంటి వాటిని ప్రస్తుత కార్పొరేటర్లు కనుమరుగు చేశారు, రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న కానరాని స్థలాలు కనుమరుగు చేస్తున్న కార్పొరేటర్లు. అనే అంశంపై విశ్లేషణ జరిపితే గతంలోని టిఆర్ఎస్ చోటామోటా లీడర్లతో బడా నాయకులు చెయ్యి కలిపి ప్రభుత్వం నిరుపేదల కోసం మంజూరు చేసిన పథకాలతో పాటు పక్కదోవ పట్టించారు. 20 నుండి 100 గజాల భూమి ఖాళీ స్థలాలు కనబడితే అక్కడ కార్పొరేటర్ లేదా ఎమ్మెల్యేను కబ్జా చేయడం వీరికి అలవాటు పడింది, ఇలాంటి సంఘటనలు ఎక్కువ శాతం రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు నియోజక వర్గాలతో పాటు డివిజన్ల కార్పొరేటర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు కప్పి మోసాలకు గురి చేస్తున్న తెలుసుకోలేకపోయాడని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇక్కడ ఎమ్మెల్యే కార్పొరేటర్లకు ఇలాంటి పనుల్లో అంటే వెన్నతో పెట్టిన విద్య లాగా భావించుకుంటారు, ముఖ్యంగా వీళ్లు ఎక్కువ శాతం దోపిడీకి పాల్పడినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రక్షిస్తాడని భావనతో ఆయన పార్టీలో చేరి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన దాఖలాలు లేవు, గతంలో పనిచేసిన టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, వారి అభిమానులకు కార్యకర్తలకు మొన్నటి వరకు కొల్లూరు గ్రామ పంచాయతీలో కెసిఆర్ నిర్మించిన ఇండ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఇచ్చారు, కానీ పెద్ద కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి టిఆర్ఎస్ లో పనిచేసిన వారిని వీళ్లు చూసుకుంటున్నారు, ఇది గమనిస్తే వీళ్లు పనిచేసేది టిఆర్ఎస్ కు అంతర్గతంగా సపోర్ట్ ఉన్నట్టు తెలిసిందే నని ప్రజలు ఇస్మాంౕౕల్ వ్యక్తం చేస్తున్నారు,

శేర్లింగంపల్లి 106 డివిజన్లో నిరుపేదల కోసం అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రాజీవ్ గృహకల్ప పథకం కింద 82 బ్లాక్ లను నిర్మించి పట్టా సర్టిఫికెట్లతో పాటు లబ్ధిదారులకు అందజేశారు, ప్రస్తుతం కొంతమంది అందుబాటులో లేకపోవడంతో వారికి ఫోన్ ద్వారా అధికారులు సందేశం పంపిన గుర్తు లేకపోవడంతో ఖాళీగా ఉన్న 80 బ్లాకులను ప్రస్తుత కార్పొరేటర్,ఎమ్మెల్యే ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడానికి ఇండ్లను దారా దత్తం చేశారు,

### శేరిలింగంపల్లి నిరుపేదలకు అడ్డ... దోపిడీ పాలకులకు నిండు కుండ..

నియోజకవర్గంలో మాదాపూర్ హైటెక్ సిటీ గచ్చిబౌలి కొండాపూర్ పరిసర ప్రాంతాలలో అనేక అనేక ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్న నిరుపేదలకు గూడు కట్టించేందుకు కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు ముందుకు రావడంలేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, అదేవిధంగా కొంతమంది తమిళనాడు ఆంధ్ర ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు రాజీవ్ గృహకల్ప ఇండ్లను 20,000 నుండి 50 వేల వరకు కొనుగోలు చేసి అద్దెలకు ఇచ్చుకుంటున్న పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శలు చాలా ఉన్నాయి,

**శేరిలింగంపల్లి అతిపెద్ద నియోజకవర్గం... పేదలకు రక్షణ లాంటిది సీఎం రేవంత్:** గచ్చిబౌలి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభిమానించి, ఆదరించి సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఇతర జిల్లాల నుండి వచ్చే వారికి అనుకూలంగా ఉంటుందని, ఇక్కడ నిరుపేదలు గుడిసెలు వేసుకొని బతుకుతుంటారని బహిరంగ సభలో అన్నారు, కానీ ఇక్కడ బతికేది నిరుపేద వాళ్ళు కాదు కేవలం ఎమ్మెల్యే కార్పొరేటర్లకి అనువైన చోటు, ఇది గమనించని సీఎం రేవంత్ రెడ్డి శేర్లింగంపల్లి ని పొగడ్తలకు గురిచేశాడని ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఖాళీ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ ఒక్కొక్క ఎమ్మెల్యే కార్పొరేటర్ కోట్లకు పడగలెత్తిపోయారన్న సంగతి సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, గూడు కల్పించిన ఇండ్లను అద్దెలకు ఇచ్చుకుని అద్దెకు ఉన్న వారిని ప్రతిరోజు వేధిస్తూ 5000 నుండి 8000 వరకు అద్దెలు పెంపు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిసింది, ఇంత జరుగుతున్న ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదన్న సంగతి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు చెప్పలేదని ప్రజలు వాపోతున్నారు, రాజీవ్ గృహకల్ప ఇండ్లు ఇండ్లు పేదలకు ఇవ్వాలని అడిగితే అవి చిల్లర ఎవరికి దొరికితే వాళ్ళు అమ్ముకున్నారని ఎమ్మెల్యే సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసంగా భావించవచ్చు, హౌసింగ్ బోర్డ్ అధికారుల చేత విచారణ జరిపి అక్రమణాలకు గురైన ఇండ్లను యజమానుల పై కఠిన చర్యలు తీసుకొని అసలైన పేదలకు ఎందుకు ఇవ్వలేదు అన్న ప్రశ్న తలెత్తుతుంది, ఏది ఏమైనా స్థానిక ఎమ్మెల్యే పై ప్రజల ఆగ్రహంతో రాబోయే ఎన్నికలలో గెలుపు చాలా కష్టంగా భావించవచ్చు, సమస్యల ఒడిలో తల్లడిల్లుతున్న శేర్లింగంపల్లి ప్రజలకు సమస్యగా తలెత్తింది,

### నిరుపేదలకు చందానగర్ కూలీ అడ్డా... అక్రమణ దారులకు నిండు కుండ..

ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తెలంగాణ కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతాల నుండి బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని కూలీ పనుల కోసం చందానగర్ అడ్డా దగ్గరికి టిఫిన్లు పట్టుకొని వస్తుంటారు, అలాంటి వారిని ఒక్క ఎమ్మెల్యే కూడా నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని స్పష్టంగా చెప్పవచ్చు, ఇక శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ మెట్రో స్టేషన్ మొదలుకొని అన్ని మెట్రో స్టేషన్ల దగ్గర ఉన్నత చదువులు చదివిన యువతులు ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటారు, ఎందుకని ప్రశ్నిస్తే మా చదువుల కోసం మా పొట్ట కోసం మా తల్లిదండ్రులను ఎలా నడపాలని సమాధానం ఇస్తుంటారు, రాజకీయ నాయకుడేమో భోగభాగ్యాలతో తమ ఇండ్లలో పడుకుంటారు, ప్రజల సమస్యలు ఎక్కడ పరిష్కరిస్తారు సీఎం గారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అంత అవినీతి మరెక్కడ జరగడం లేదని ప్రతి జర్నలిస్టు పేదవారిని అందర్నీ అడిగి తెలుసుకో... వెంటనే నిరుపేదలకు కొల్లూరు. తెల్లాపూర్. గుల్మోహర్ పార్క్. సమీప ప్రాంతాలలో కలెక్టర్ తో చర్చలు జరిపి పేదవాళ్లకు ఇండ్లు ఇప్పించే బాధ్యత లేదా...? ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి మూడవ కన్ను శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలపై పెట్టాలని ప్రజల విజ్ఞప్తి.. మరి స్థానిక ఎమ్మెల్యే ఎలా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే మరి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్న వారికి కొల్లూరులో ఇప్పిస్తాడా లేదా తెలుసుకుందామని రేపటి సంచికలో. మరో సంచలన వార్త విడుదల.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం!




**జూలై 8 (అఖండ భూమి న్యూస్):** జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె ను విజయవంతం చేద్దాం సింగరేణి యాజమాన్యం, యాజమాన్యానికి వంత పాడుతున్న విచ్ఛిన్నకర శక్తుల నుండి అప్రమత్తంగా ఉండి సమ్మె విజయవంతానికి కార్మిక వర్గం కృషి చేయండి. ఎంసీపీఐ)యూ)పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు బెల్లంపల్లి జులై 08(అఖండ భూమి న్యూస్):నాలుగు లేబర్ కోడుల రద్దుకోసం ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన 282,జీవోను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు. సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలి. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై,జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు.మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని, ఉపాధి అవకాశాలను కల్పించాలని, 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26.000/-ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు...

## అద్దెలను పెంచితే కఠిన చర్యలు

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక...

### ఇల్లు ఖాళీ చేయించడం, బూతు మాటలు తిట్టడం, వేధింపులకు గురి చేస్తే, చట్టం ప్రకారం శిక్ష తప్పదు...



**శేరిలింగంపల్లి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలని సదుద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప పథకం పేరిట అర్హులైన లబ్ధిదారుకి ఇండ్లు నిర్మించి ఇచ్చింది, అప్పటి ప్రభుత్వం నిన్ను నిర్మించిన దశలో కొంతమందికే పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడంతో మిగతావారు సకాలంలో లేకపోవడంతో ఇతరులు అక్రమించుకొని ఇంటి అద్దెలకు ఇచ్చుకున్నట్లు సమాచారం, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లగా ఇంటి అద్దెలను ప్రతి నెలకు 500, 1000 రూపాయలు పెంచితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు, ప్రభుత్వ ఇండ్లలో ఉండడమే తప్పని భావించలేక చివరకు అద్దెలకు ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి 16 డివిజన్ నుండి ఫిర్యాదులు అందడంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఇంటిల్లు అద్దెకిచ్చి అద్దాలు పెంచిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

## విద్యార్థులకు మౌలిక సౌకర్యాలతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు మౌలిక సౌకర్యాలతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ , ఐ ఎన్ సి కామారెడ్డి పాఠశాలను ఆకస్మిక సందర్శించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో వారు చదువుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కలిపిస్తున్న లిమౌళిక వసతులు అందిస్తున్న విద్య, ఎం డి ఎం పై విద్యార్థులతో చర్చించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న లిమధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులందరికీ ప్రతిరోజు లిమెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీని ఆదేశించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ లిసమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా పాఠశాలలో విద్యార్థులందరికీ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకి ఏకరూప దుస్తులలో వచ్చే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగింది. పాఠశాలలో ప్రతి విద్యార్థి లిఏక్ పెడ్ మా కె నామ్ అనే కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటాలని ఆ చెట్టును సంరక్షించే బాధ్యత ఆ విద్యార్థి తీసుకోవాలని ఆ చెట్టుకు ప్రతిరోజు నీళ్లు పోసి దాని రక్షణ బాధ్యత ఆ విద్యార్థి పూర్తిగా తీసుకోవాలని సూచించడం జరిగింది. సెలవులో వెళ్లే ఉపాధ్యాయులు ముందస్తుగా ప్రధానోపాధ్యాయులు అనుమతి తీసుకోవాలని సూచించారు. విద్యార్థులందరికీ రెండవ జత యూనిఫామ్ పంపిణీని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా ,మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559